GOLKONDA PATRIKA
Hyderabad Dn.

సంపుటి 9 ... సంచిక 252
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... సోమవారం
22 — 10 — 1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 Reg H 45

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

హైదరాబాదు
గ్రామ పంచాయితీల చట్టము
(1956 ఖానూన్)
(భారత అధ్యక్షుల అనుమతి పొందినది)
పేజీలు: 190 మూల్యము: 2-0-0
పోస్టు ఖర్చు ప్రత్యేకము.
ప్రకాశకులు:- కొండా శంకరయ్య
పుస్తకములవ్యాపారము: నికింద్రాబాద్, హైద్రాబాద్, వరంగల్
ప్రతిచోట పుస్తకముల దుకాణములలో దొరుకును.

ఏకగ్రీవంగా శ్రీ నీలం సంజీవరెడ్డి ఎన్నిక

ముందుగా జరిగిన రహస్య బ్యాలట్‌లో 37 ఓట్ల మెజారిటీ

సంపూర్ణ విశ్రాంతిని తీసుకోవ నిజాం నిర్ణయం

ఆయనహక్కులుపరిరక్షించ బడుతాయని ప్రధానిహామీ

గత నలుబది సంవత్సరాలలో ప్రజలకు చేయగల్గిన సేవ చేశానని వివరణ

హైద్రాబాద్, అక్టోబరు 21

హైద్రాబాద్ రాజప్రముఖ్ నిజాం నేడు చేసిన ఒక ప్రకటనలో కాష్ట్రాల పునర్విభజనానంతరం తాము గవర్నర్ బాధ్యత నుండి నిర్వహించలేకపోవడంలేదని, ఆరోగ్యపరిస్థితి మరియు వయస్సు దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకొనబడినదని వివరించారు.

భారత రాజ్యాంగానికి ఇటీవల చేయబడిన సవరణవల్ల తమ ప్రతిపత్తికి ఇవ్వబడుతున్న పౌరహక్కులకు ఎట్టి భంగం కలుగజేయదని అన్నియధా ప్రకారం కొనసాగగలవని ప్రధాని నెహ్రూ తమకు హామీ ఇచ్చారని పూర్వపు ఒప్పందాలు హామీలు అన్నీ గౌరవింపబడగలవని నిజాం చెప్పుకొచ్చారు.

వైద్యులు తమ పెద్ద వయస్సు దృష్ట్యా పూర్తి విశ్రాంతిని తీసుకోవలసిన సలహా ఇచ్చారని అన్ని బాధ్యతల వదలుకొని ప్రశాంత మనస్కులై ఉండదలుచుకున్నారని అందువల్లనే ఇతర బాధ్యతల పైనవేసుకొనక మిగిలిన జీవితాన్ని కుటుంబవ్యవహారాల నరిచూసుకొనేందుకు వ్యయ పరచదలచ్చయించుకొనడమైనదని స్పష్టం చేశారు.

నవంబర్ ఒకటవ తేదీన నూతన రాష్ట్రాలు ఏర్పడటంతో రాజప్రముఖ్ గిరీలు రద్దు కాగలవు. "నేను రెండు మూడు నెలలక్రితమే ఆంధ్రప్రదేశ్ నిర్మాణ నిర్ణయనందర్భంలో నాకవి వ్యక్తి కార్యక్రమాన్ని గూర్చి నిర్ణయానికి వచ్చాను. వయస్సు మళ్ళుతుండటం, ఆరోగ్యస్థితిదృష్ట్యాతూతన రాష్ట్ర గవర్నర్ బాధ్యతనుస్వీకరించ దలచలేదు. 35 సంవత్సరాలపాటు హైద్రాబాద్ పాలకునిగాను ఆ తర్వాత 1950 నుండి రాజప్రముఖ్‌గాను రాష్ట్ర ప్రజలకు నేనుచేయగలిగినంత సేవచేశాను- నాదిర్ణయాన్ని భారతప్రభుత్వం ముఖ్యంగా ప్రధాని నెహ్రూ అంగీకరించినందుకు ఎంతయో కృతజ్ఞుడను- నా ప్రతిపత్తి బాధ్యతలన్నిటిని ఒక్కసారి వదిలివేయడం కొంచెం కష్టమైనదే అయినప్పటికీ ఎట్టి భంగం ఉండబోదని ప్రధాని ఇచ్చిన హామీ నన్ను ఎక్కువ సంతృప్తి పరచినది.

రేపే ఢిల్లీకి అటీరాక

న్యూఢిల్లీ, అక్టో 21

బ్రిటిష్ మాజీ ప్రధాని అట్లీ, సతీ సమేతంగా అక్టోబర్ 23 వ తేదీన యిక్కడికి వచ్చారు. వచ్చిన వెంటనే ఆయన ప్రధాని నెహ్రూను కలిశారు. అట్లీ అక్టోబర్ 24 వ తేదీన ప్రపంచ వ్యవహారాల భారతీయ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తారు. ఆ మరునాడు ఆయన రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్‌ను కలుస్తారు. అక్టోబర్ 26 వ తేదీన ఆయన జైపూర్‌కు బయలుదేరి వెడుతారు. నిన్న అట్లీ కలకత్తాకు చేరుకొన్నారు.

మేకఖరీదుకు బాలిక అమకం

హైదరాబాద్, అక్టో 21

కాశ్మీర్‌లో బాలికల్ని మేకల ఖరీదుకు అమ్మకారని సాంఘిక సంక్షేమబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ నేడిక్కడ చెప్పింది.

ఇటీవల తాను కాశ్మీర్ సందర్శించినప్పటి అనుభవాన్ని ప్రస్తావించి కొద్ది రూపాయిలకొరకు 5 లేక 6 సంవత్సరాల వయస్సుగల బాలికలను వారి తలిదండ్రులు పెండ్లిచేస్తారని ఆమె అన్నది. చాలమంది సుఖవ్యాధులతో బాధపడుతారు. యజమానులకు కొద్దిమొత్తాలను చెల్లించడంద్వారా సాంఘికసంక్షేమబోర్డు అనేకమంది బాలికల్ని రక్షించినది. కస్తూర్బా కేంద్రంలోహిందూ, ముస్లిం బాలికలు సోదరీమణులుగా పనిచేస్తున్నారు.

మతకొట్లాట సందర్భంలో కర్ఫ్యూ

దాదాపు 85 మంది వరకు అరెస్టు

సాహిబ్‌గంజ్, అక్టో 21

ఇక్కడ దుర్గావిగ్రహ నిమజ్జన సందర్భంగా జరుగుతున్న కొట్లాట సందర్భంగా ఉభయ వర్గాల నుండి 85మంది అరెస్టు చేయబడినారు- వీరిలో ఒకముగ్గురిపై కార్పొరేటర్ గూడ కలడు. పట్టణంలో కర్ఫ్యూ విధింపబడి నేటికి నాలుగు రోజులు- మరుసటిరోజు ఇద్దరు మరణించగా తొమ్మండుగురు ఆస్పత్రిలో చేర్చబడినారు- కత్తిపోటుకు గురిఅయిన ఒకరు పాట్నాకు వైద్యచికిత్సకై పంపబడినారు.

జాతీయాభివృద్ధి కౌన్సిల్ సమావేశం

డిసెంబర్ 8, 9 తేదీలలో ఢిల్లీలో

న్యూఢిల్లీ, అక్టోబరు 21

ముఖ్యమంత్రులందరూ సభ్యులుగాగల జాతీయ అభివృద్ధి కౌన్సిల్ ప్రధానమంత్రి అధ్యక్షతలో డిసెంబర్ 8, 9 తేదీలలో యిక్కడ సమావేశమవుతుంది-

రాష్ట్రాల పునర్విభజనాంధ్రష్ట్రా ప్రాజెక్టుల కేటాయింపు ప్రశ్నను కౌన్సిల్ పునఃపరిశీలిస్తుంది-



శ్రీ ఎన్. రామచంద్రా రెడ్డిగారు

హైద్రాబాద్ పి. సి. సి. ప్రధాన కార్యదర్శిగా నియామకం

హైద్రాబాద్, అక్టో 21

వరంగల్ జిల్లా కాంగ్రెసుకమిటీ మాజీఅధ్యక్షులు శ్రీ నూకల రామచంద్రారెడ్డిగారు హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా నియమింపబడినారు-

కుల వైషమ్యానికి ఒకనిమృతి

హజారీబాగ్, అక్టో 21

బాగ్రా బాదాలోని సుధానియాగ్రామానికి చెందిన పీతంబర్ సాహు అనేవాడు ఒక చోట అగ్రకులాలవారి సమక్షంలో ఒక మంచంపై కూర్చున్నాడనే కారణంగా అతనిని చంపివేశారు.

బీహార్ న్యాయశాఖా మంత్రి కిషోరీనందన్ ప్రసాద్ మండల్ పనుకబడిన తరగతుల సమావేశంలో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని చెల్లడించారు. (యు. పి. ఐ.)

ఏకగ్రీవంగా శ్రీనిజలింగప్ప ఎన్నిక

నూతన మైసూరు కాంగ్రెసు శాసన సభా పార్టీనాయకుడుగా

బెంగళూర్, అక్టోబర్ 21

నేటి ఉదయం ఇక్కడ జరిగిన సమావేశంలో నూతనమైసూర్ రాష్ట్ర నాయకునిగా ఎస్. నిజలింగప్ప ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినాడు. కడిదల మంత్రి శ్రీ నిజలింగప్పపేరును ప్రతిపాదింపగా వీరేంద్రపాటిల్ బలపరచారు

సిద్ధవనహల్లి నిజలింగప్ప న్యాయశాస్త్ర పట్టభద్రుడు పార్లమెంటు సభ్యుడు పూర్వం కర్ణాటక పి. సి. సి. అధ్యక్షునిగాను అఖిలభారతకాంగ్రెస్ కార్యవర్గ సభ్యునిగాను పనిచేశాడు- వీరు కర్ణాటక ప్రాంతాల ఏకీకరణను పూర్వంనుండీ కోరుతూ కృషి చేసినవారు. భాషారాష్ట్రాల నిర్మాణంవల్ల ప్రజలలో నూతన ఉత్సాహశక్తులు నెల్లివిరియగలవని విశ్వసించినవారు గూడా.

అట్లీదంపతులు

న్యూఢిల్లీ, అక్టో 21

అట్లీదంపతులు ఢిల్లీకి అక్టోబర్ 23 మంగళవారం రాగలరని ప్రస్తుతం నవరింపబడిన కార్యక్రమం తెలుపుతున్నది- వీరు అదేరోజు సాయంత్రం ప్రధానమంత్రి నెహ్రూను కలుస్తారు- రాష్ట్రపతి రాజేంద్రప్రసాదును 25వ తేదీ గురువారం కలియగలరు

అక్టోబర్ 26వ తేదీన వీరు పైరుకు వెళ్ళుతారు- మరునాటి సాయంత్రం ఢిల్లీకి వస్తారు- అక్టోబర్ 28వ తేదీన శ్రీనగర్ వెళ్లి నాలుగురోజులు ఉన్నతరువాత ఢిల్లీకి నవంబర్ 3వ తేదీన తిరిగివస్తారు- నవంబర్ 8వ ఢిల్లీ నుండి స్వదేశానికి బయలుదేరగలరు-

నూతన నాయకునికి తనపరిపూర్ణసహకారం ఉంటుందని శ్రీగోపాలరెడ్డిహామీ

తనవిజయానికి దోహదంచేసిన వారందరికీ శ్రీసంజీవరెడ్డికృతజ్ఞతలు

కర్నూలు, అక్టోబర్ 21

ఆంధ్రప్రదేశ్ శాసనసభా కాంగ్రెసు పార్టీ నాయకుడుగా ఆంధ్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు నేడు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

నేటి సాయింత్రం యిక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు శాసన సభ్యుల సమావేశంలో ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు శ్రీ సంజీవరెడ్డిగారి పేరును నాయకత్వానికి ప్రతిపాదించారు. హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు ఆ ప్రతిపాదనను బలపరిచారు. హర్షధ్వానాలమధ్య ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకోబడినటు సమావేశానికి అధ్యక్షత వహించిన కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీమన్నారాయణ ప్రకటించారు.

ఇంతకుముందు కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ ఏ అభ్యర్థికి మెజారిటీ ఉందో తెలుసుకోవడానికిగాను రహస్య బ్యాలట్‌ను జరిపారు. పార్టీ నాయకత్వానికి ఒకరి పేరును ప్రతిపాదించడం, బలపరచడము అని గాక, తాము సమర్థించే అభ్యర్థి పేరు వ్రాయవలసిందిగా సభ్యులు కోరబడినారు ఆ రహస్య బ్యాలట్‌లో ఎవరికెన్ని ఓట్లు వచ్చినదీ బహిరంగపరచబడలేదు. అయితే, శ్రీ సంజీవరెడ్డిగారి మెజారిటీ సభ్యుల బలం అన్నట్లు ఆ బ్యాలట్ నిరూపించినది.

పార్టీ సభ్యులు 196 మందిలో హైద్రాబాద్ శాసనసభా స్పీకర్ శ్రీ కాళీనాథరావువైద్య, పర్యాటకం అనుమతిలోనున్న హైద్రాబాద్ రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, శ్రీ అన్వర్ సింగ్ ఖోర్, పోటీచేసిన విరుపురు (శ్రీ గోపాలరెడ్డి, సంజీవరెడ్డిగారలు) ఓటు చేయలేదు.

ఒక నెలరోజులపాటు ఈ నాయకుని ఎన్నిక విషయమై హైదరాబాదులోనూ, కర్నూలులోనూ ఉభయ అభ్యర్థుల తరఫున తీవ్ర ప్రచారం జరిగింది.

కాంగ్రెసువాదులేగాక, ప్రజలు కూడ ఈ నాయకత్వ ఎన్నిక ఫలితాన్ని చాల ఆత్రంగా ఎదురుచూశారు.

శ్రీ సంజీవరెడ్డి మూడో సారి అదృష్టవంతునిగా కనిపించారు- ఇంతకుముందు 1953లో ఆయన పార్టీనాయకుడుగా ఎన్నికైనా, శ్రీ టంగుటూరి ప్రకాశంగారికి అనుకూలంగా విరమించుకొన్నారు. 1955లో తిరిగి ఆయన కాంగ్రెసు అభ్యర్థిపదవికి మరియు ఉపముఖ్యమంత్రి పదవికి తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకొన్నారు.

ఇటీవలనే "ఆంధ్ర సర్దార్" బిరుదును పొందిన శ్రీ సంజీవరెడ్డి విశాలాంధ్రఉద్యమంలో క్రియాశీలపాత్రను తీసుకొన్నారు- ఆ ఉద్యమం జయప్రదమై ఆంధ్ర, తెలంగాణల విలీనీకరణను దాంతీసింది.

జీవిత సంగ్రహం

1913లో జన్మించిన శ్రీ సంజీవరెడ్డిగారు అనంతపురం అప్పుడు కాశాలలో చదువుకొన్నారు. 1931 లో 18 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడే ఆయన చదువును స్వస్తిచెప్పి సత్యాగ్రహోద్యమంలో చేరారు. ఆ తరువాత స్వాతంత్ర్యోద్యమాలన్నిటిలోనూ పాల్గొని 1940నుండి 1942 వరకూ అనేకవిధాలైన జైలుశిక్షలను అనుభవించారు- ఆ తర్వాత 1945 వరకూ మూడేండ్లపాటు వెల్లూరు జైలులో నిర్బంధించబడినారు- 1946 లో ఆయన ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

1946 లో శ్రీసంజీవరెడ్డిగారు మద్రాసు శాసనసభకు ఎన్నికైనారు. 1949 లో మధ్యనిషేధమంత్రిగా నియమింపబడినారు. 1951 లో మంత్రిపదవికి రాజీనామాయిచ్చి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడుగా ఎన్నుకోబడినారు. కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ మరియు కాంగ్రెసు కేంద్రపార్లమెంటరీబోర్డుసభ్యుడుగా కూడ ఆయన ఎన్నుకోబడినారు. 1952 లో జరిగిన జనరల్ ఎన్నికలలో ఓడిపోవడంవలన రాజ్యసభకు ఎన్నుకోబడి 1953 లో కాశీనాథ్ నియోగి నేతృత్వంలోని ఉపఎన్నికలో రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యేవరకూ ఆ పదవిలోఉన్నారు. ప్రకాశంమంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగానూ, ఆంధ్రకాంగ్రెసు శాసనసభాపార్టీ నాయకుడుగానూ వ్యవహరించారు. ఆ తరువాత జరిగిన జనరల్ ఎన్నికలలో తిరిగి గెలుపొంది ప్రస్తుత గోపాలరెడ్డి మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రి అయినారు.

పెద్దమెజారిటీతో ఎన్నిక

శ్రీ సంజీవరెడ్డిగారు పెద్ద మెజారిటీతో ఎన్నుకోబడినట్లు రహస్య బ్యాలట్‌లోని ఓట్లను లెక్కించిన తరువాత ఎన్నికను నిర్వహించిన కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ శ్రీమన్నారాయణ ప్రకటించారు.

37 ఓట్ల మెజారిటీ

మొత్తం 196 మందిలో 193 మంది సభ్యులు సమావేశంలో పాల్గొన్నారు. ముందుజరిగిన రహస్యబ్యాలట్‌లో శ్రీసంజీవరెడ్డికి 37 ఓట్ల మెజారిటీ వచ్చినట్లు తెలుస్తున్నది.

ప్రజల హర్షం

శ్రీ సంజీవరెడ్డిగారు ఎన్నికైనట్లు ప్రకటించినవెంటనే ఆ ఎన్నిక జరిగిన ప్రభుత్వఅతిథిగృహం వెలుపల చేరిన వేలాది స్త్రీ, పురుషులు శ్రీ సంజీవరెడ్డి పేరిట ఉత్సాహభరిత హర్షధ్వానాలు ప్రకటించారు. "సంజీవరెడ్డికి జై" అనే నినాదాలు మిన్నుముట్టినవి- మిత్రులు ఆయనను పూలమాలలతో ముంచివేశారు.

శ్రీమన్నారాయణ ప్రసంగం

ఆ తరువాత శ్రీమన్నారాయణ పార్టీ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ సంజీవరెడ్డి పెద్ద మెజారిటీతో పార్టీ నాయకుడుగా ఎన్నికైనట్లు ప్రకటించారు. శ్రీ గోపాలరెడ్డి సహకారానికి ఆయనను అభినందించారు. ఉభయ అభ్యర్థులకూ వచ్చిన ఓట్ల సంఖ్యావివరాలను వెల్లడించడం పార్టీ శ్రేయస్సు దృష్ట్యా మంచిదికాదనిఆయనన్నారు. ఎవరు ఎన్నికైనారన్నది ముఖ్యవిషయం కాదని, వారు వ్యవహరించిన విధానం ప్రధానమనీ ఆయనన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోని పెద్ద రాష్ట్రాలలో ఒకటవుతుందనీ, కాంగ్రెసు ఆశయమైన సోషలిస్టు వ్యవస్థ సమాజ నిర్మాణాన్ని సాధ్యమైనంత తొందరగా సాధించడానికి కృషిచేయాల్సిన బాధ్యత వారిపై ఉందనీ ఆయన అన్నారు.

శ్రీ గోపాలరెడ్డి అభినందనలు

శ్రీ సంజీవరెడ్డితో పోటీచేసి ఓడిపోయిన ప్రస్తుత ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ బెజవాడగోపాలరెడ్డి శ్రీ సంజీవరెడ్డిని నాయకుడుగా ఎన్నికైనందుకు అభినందించారు. శ్రీ నీలం సంజీవరెడ్డి భుజస్కంధాలపై పడిన తమగురుతర బాధ్యతల్ని నిర్వహించడంలో తన పరిపూర్ణ సహకారం ఉండగలదని ఆయన నూతన నాయకునికి హామీ యిచ్చారు.

శ్రీ బూర్గుల ప్రసంగం

హైద్రాబాద్ ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు శ్రీ గోపాలరెడ్డి వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, ఆంధ్రప్రదేశ్ సౌభాగ్యవంతంకావడానికి శ్రీ సంజీవరెడ్డి, గోపాలరెడ్డిగారలు, పరుస్పరం సహకరించాలని ఆయన ముగించారు. ఆంధ్ర ప్రజల ఆశలి

(4 వ పేజీ చూడుడు)

ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ ప్రత్యేక సంచిక

'ఆంధ్ర ప్రదేశ్' త్రివర్ణపటంలో, హైద్రాబాద్ నగర సుందర దృశ్యాల చిత్రాలతో, తెలంగాణ ఆంధ్ర ప్రాంతాల్లోసాగిన ఆంధ్రోద్యమాలు, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చరిత్ర, దీరచద్య సంస్కృతాంధ్ర సాహిత్యాలు, విద్యావైహిం సంపత్తులు, లలితకళలు అనేక ఇతర విషయాలు సంబంధించిన దాదాపు 50 మంది ప్రముఖులకులజనలు, కవితలతో గోలకొండ పత్రిక ఆంధ్రప్రదేవు శావతరణోత్సవ ప్రత్యేక సంచిక తయారవుతున్నది. ఏజంట్లు, పాఠకులు, మీ మీ కాపీలను రిజర్వుచేసుకొన గోరుతున్నాము.

మేనేజర్, గోలకొండ పత్రిక

జోర్డాన్‌కు ఈజిప్టు ఆయుధాల సరఫరా

ఈజిప్టు రక్షణ మంత్రి త్వరలో జోర్డాన్ ప్రయాణం

కైరో, అక్టోబర్ 21

ఈజిప్టు రక్షణ మంత్రి, ఈజిప్టు సర్వసేనాని అయిన జనరల్ హకీం అమర్ వచ్చే వారం జోర్డాన్‌కు బయలుదేరి వెడుతున్నారు.

జోర్డాన్‌కు ఈజిప్టు ఆయుధాల సరఫరావిషయమై అయన చిత్రాన్ని పూర్తి చేస్తారని తెలుస్తున్నది.

సెంట్రల్ రైల్వే నోటీసు

1956 నం॥ సెప్టెంబర్ 2 వ తేదీన జడ్చర్ల- మహబూబ్‌నగర్ స్టేషనుల మధ్య నె. 665 రు డౌన్ సికింద్రాబాద్- దోర్నాల పలం స్టేషన్ మధ్య జరిగిన రైలు ప్రమాదం.

నష్టపరిహారములు

క్లెయిమ్స్ కమీషనర్ సెంట్రల్ రైల్వే వారు 11-10-1956 తేది నుండి పనిచేయుట ప్రారంభించినారు, వీరికోర్టు ఆఫీసు హైదరాబాద్-(ద) కాచిగూడ రైల్వేస్టేషన్ దగ్గర రైల్వేకాలనీలో బ్లాక్ నె 6 రు యందు నియమింపబడినది. పైన చెప్పబడిన రైలులో ప్రయాణీకులు, ప్రయాణము చేస్తూ గాయములు తగిలినగాని, అస్తినష్టపడిన గాని లేక మరణించిన గాని నష్టపరిహారముల దరఖాస్తులు పైవారికి స్వయముగా గాని లేక రిజిష్టరు పోస్టు ద్వారా గాని పైన చెప్పబడిన అడ్రసుకు ప్రమాదము జరిగిన మూడు నెలల లోపల దరఖాస్తులు అందజేయవలెను. అయితే క్లెయిమ్స్ కమీషనర్ సరియైన కారణాముమీద ఏదరఖాస్తునైనను ప్రమాదము జరిగిన ఒక సంవత్సరము లోపల తనకు అందచేసిన అంగీకరించవచ్చును.

2. దరఖాస్తు పెట్టవలసినవిధము:

(అ) గాయపడిన ప్రయాణీకుని వల్ల లేక ఏ విధముగ నష్టముపొందిన వారివల్లను.

లేక

(బి) ఇట్టి వ్యక్తిచే ఈ విషయములో అధికార మివ్వబడిన ఏ ఏజెంటువల్లనైనను.

లేక

(సి) ఇట్టివ్యక్తి మైనరు అయిన యెడల, అతని గార్డియన్ వల్లనైనను.

మరియు

(డి) ప్రమాదమువల్ల మరణము సంభవించిన యెడల, మరణించిన వారి పోషణలో నుండు వారివల్లనైనను.

మరియు ఈ క్రింది వివరములు కలిగియుండవలెను.

(1) ఏ వ్యక్తి కొఱకు నష్టపరిహారము కోరబడినదో అట్టి వ్యక్తి ప్రమాదము జరిగిన రైలులో ప్రయాణీకుడేనా.

(2) అట్టివ్యక్తి పొందిన గాయముల వివరములు (మరణించిన వారి విషయములో, మరణించిన తేది.)

(3) గాయపడిన లేక చనిపోయిన వ్యక్తి యొక్క వయస్సు.

(4) గాయపడిన లేక చనిపోయిన వ్యక్తి యొక్క నెల ఆదాయము.

(5) రైలు ప్రమాద ఫలితముగా ఏ మంతం చైనను లేక పోయిన వస్తువులైనను నశించిన లేక క్షీణించిన యెడల అట్టి వాని వివరములు.

(6) నష్టపరిహార మొత్తము.

అప్పులు

రు. 1500/- వరకు స్వకీయ జామీను మీద అప్పులు ఇచ్చుటకు ఏర్పాట్లు చేయబడినవి. కడువ లేక కాగితము అవసరములేదు.

ఇంగ్లీషులో సంప్రదించండి.

Bombay Mutual Service
139, Esplanade Mansions, fulter Road
Bombay-1.

రచనా కండూతి

శ్రీ యల్లాయి శంకర్రావు

ఎడ్లు అక్కరలేకుండానే పొలం దున్నుతూ, లిగిన పోతన, జోయిలు అవసరంలేకుండానే పల్లకీని మోయించగలిగిన శ్రీనాథుడు, వాణి నారాణిఅన్న పిల్లబుర్రి వీరభద్రుడు, వీళ్ళందరికన్న ఒకమెట్టు పైకిపోయి "కోహం రండే" నేనెవరికో, నుండా! అని ఆశక్తి కాళికాదేవినే తిట్టగల్గిన కాళిదాసులాంటి మహాకవుల చరిత్రలు చదువుతూవుంటే, వీరందరికి సరస్వతి విలిస్తే పలికేది కాబోలునిస్తుంది. వీరిని ఆదర్శంగాతీసుకొని మాతృ భాషా పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకొని, సాహిత్య ప్రపంచంలో అడుగుపెట్టాలని, కాంక్ష తీరనిఆకాంక్ష.

కాని తెలుగుసాహిత్య ప్రపంచ ఆద్యంతాలు ఆమూలాగ్రంగా గ్రహించవలసి వుంటుంది. మానవ జీవిత పరిమితికి అందనిమార్గాని పండు- సాహిత్య సాగరాన్ని తరచినకొద్దీ నూతన సుధాధారలు ప్రవహిస్తూనే వుంటాయి. భాషానముద్రాణాశాలలు ఒడ్డులేదు. దాన్ని సుధింపగా పెల్లుబికి పెల్లువలై ప్రవహించే సుధారసధారలకు అంతమూలేదు- కవితాఖనులు సాహిత్యసాగరాన్ని తరచి తరచి వృథాన్ని ఆస్వాదించి, తిరిగి వారి మేధిస్సునుండి అవృతోపమానమయిన నూతనశకటాన్ని సాగరగర్భానికి ప్రసాదిస్తూవుంటారు. అది అవిభంగా సర్వదా అభివృద్ధిచెంది నిత్య నూతన శోభాయమానంగా వెలుగొందుతూ వుంటుంది.

"సముద్రం జలపూర్ణమయింది, వలసినంత నీటిని కొనిపోవచ్చు" అని అత్యాశపడితే లాభంలేదు. మనకి దక్కేనీరు, మనం కొనిపోయేపాత్ర పరిమాణంమీద, ఆపాత్రని మోయకలిగిన దేహదారుఢ్యంమీద ఆధారపడివుంటుంది. అలాగే సూర్యులు లేని ఆంధ్రసాహిత్యాన్ని చూసి ఆశపడితే లాభంలేదు. అదిచదివి అర్థంచేసికొని, అందున్న భావశాస్వతం త్వం, భాషాసౌందర్యం గ్రహించి, ఆనందం అనుభవించే మేధాశక్తి, కృషి సాహిత్యశిలాస, విమర్శనా విజ్ఞానం, సౌహృదయత, ఇత్యాది లక్షణాలెన్నో వుండాలి. పూర్వ జన్మసుకృతంకూడా కలిసిరావాలని పెద్దలెప్పుడూ చెబుతూవుంటారు.

లక్షణాలన్ని కొద్దోగొప్పో ఉత్సాహపూరితులైన యువ [illegible] మస్తిష్కంలో ఏదేనో భావాలు మెదులుతూ, తెనుతెంటనే మాయమవుతూ వుంటాయి- కలలనీకొని రచనకుపక్రమిస్తే కార్యంశూన్యం. దూరదూరంగా లీలగా, దృశ్యాదృశ్యంగా కనిపించే కవితాకన్యక కళ్లముందునుంచి తొలగి పోతుందే మోననిభయం. ఉచిత మర్యాదలు జరగకపోతే వుంటుందామరి? ఒక ప్రక్క ఏదోఒకరచనా కానుక సాహితీమతల్లికి అర్పించాలని ఆకాంక్ష" ఇటోప్రక్క స్తంభించిపోయిన మేధస్సుతో సాహిత్య కన్యను స్వతంత్రరచనతో ఎట్లాఅలంకరించదమాఅనే జిజ్ఞాస. ఆలోచనలతో బుర్రవేడెక్కిపోతూవుంటుంది. నూతన కవితావస్తువేదీ కనుచూపు మేరలో కంటికికనుపించదు. "సృష్టిలోని విషయాలన్నిజిమీదా పూర్వకవులే మూలంగమంగా ఆపదార్థాగ్రంథాలు వ్రాసిపేరు- మనకొకటీ వదలలేదు. స్వార్థపరులు" అని నిస్పృహా కలుగుతుంది. విషయం పాతదైనా, కొత్తపంథాలో ఏకవితమూరుదైనా ఉత్కృష్టమైనరచన సాగిస్తే అదిచూసి ఒక్కసారి ప్రేలు కొరుక్కొని "వాడుకారు స్వార్థపరుల- మనబుద్ధే సంకుచితం"అని పిస్తూవుంటుంది.

అయితే కవితావస్తువే కట్టనివాలాంటివాడికి యీరచనా కండూతి ఎలాతీరుతుంది- పోనీ, ఉదాత్తభావాలతోకూడిన ఉత్కృష్ట ఆదర్శాలమీద రచనసాగిద్దామంటే, అది ఆధునికప్రజలకి నచ్చదేమో? అయినా అంత గొప్పగొప్పవిషయాల గురించి, పూర్వకవులు ముఖ్యంగా నేటి రాజకీయానాయకులు తెగదంచి వదలిపెట్టారు- ఆదర్శాలనుగురించి విని,విని, విసిగి వేసారి ఆంధ్రప్రజ ఆకోశిస్తున్నాడి- పుణ్యభూమి అన్నదియంతరువాత ఆదర్శాలను గురించి ఆలోచించేశక్తిగాని వాటిని ప్రజాబాహుళ్యానికి అందించేబాధ్యతగాని మరెవరికి లేదనేమో- బహుశా ప్రజాభిప్రాయం.

అయితే మరెలా? జీవితపరిసమాప్తి జరిగేలోగా ఏదోఒకటి వ్రాయాలనుకొనే యీతీవ్రకోరిక తీరేదెలా? కవితావస్తువే దొరకని వాడికి కవితాకండూతి ఏమిటంటారేమో? అదే యిప్పుడు అక్షరాలొచ్చిన ప్రతియువకునిలోనూ రేగిన గాలిదుమారం- భావకవిత్వ తుషారం-

"నిత్యజీవితంలో జరిగే ఏదో ఒక సామాన్యవిషయాన్ని తీసుకోకూడదూ? క్లెంబెడులాంటి ఆంగ్ల కవులుకూడా "ఆర్టతజ్ యాన్ ఇమాజినేటివ్ రిఫ్లెక్షన్ ఆఫ్ దిరియాలిటీఅనేకదా అన్నారు" అని స్నేహితులు సలహాయిస్తారు- సర్వసామాన్య విషయాన్ని సర్వజనాకర్షణీయంగాచెప్పడమే సాహిత్యనేత్ర సౌష్ఠవం అంటాడు మరోసుస్నేహితుడు-

ఇవన్నీ వినటానికైతే బాగానే వున్నాయి- మరి ఆచరణలోకిరాబాలంటే కష్టమే. దానకర్ణికొకఆయన "అందరికీ తెలిసినవిషయం ఎవ్వరికీ అర్థంకాకుండా చెప్పేవాడే వేదాంతి"అన్నట్టు అంత మరీ సామాన్యమయిన విషయాన్ని ఏదో బ్రహ్మాండంగాచెప్పడం మనకు సాధ్యమవుతుందా? అందుకే అన్నారు "ప్రపంచంలో అన్నిటికన్నా ఏదినమరువు" అంటే "మరొకరికి సలహా యివ్వడం"అని.

ఇవన్నీకాదు- ఎంతటిమేటికవిత్వమయిన స్వజ్యోతి బహిర్గతంబగుట చొప్పడమన్న నిరర్థకంబగున్ అన్నారు కీ॥శే॥ బుచ్చి సుందరరామశాస్త్రిగారు- అయితే మరి శ్రీశ్రీలాంటి అభ్యుదయ ఆధునికకవులు కాదేదీ కవితకనర్హం, ఔనౌను శిల్పమనర్హం అంటారేమిటి? అంతటితో వూరుకున్నారా! అగ్గిపుల్లా, కుక్కపిల్లా, సబ్బుబిళ్ళా- హీనంగా చూడకుదేన్ని- అన్ని కవితామయమేనోయ్ అన్నాడు- మరీ అంతనీచమయిన బంతుపు, కుక్కమీదకూడా కవిత్వం చెప్పాచ్చునంటాడే- మహాపీయుడు- అనడంఏమిటి, నిజానికి వ్యాసిచూపించేదుకూడాను. మనకుమాత్రం అసాధ్యం-

రెడ్డొచ్చి [illegible] మీ కలా డన్నట్టు, ఎక్కడున్నా మీ గొంగళీఅంటే తేనెతాపోలేదన్నట్టు, మళ్ళీ యథామూషికస్తూషికః ఎంతకాలమిలా కొట్టుపట్టాడటం. తనచుట్టూ తానుతిరుగుతూ సూర్యునిచుట్టూతిరిగే భూమిలాగతనతోటను అందుకోవాలని తన చుట్టూతానుతిరిగే బక్కలాగ, గుడిగుడిరాగం గుండారాగం తిరుగుతూ భూచక్ర పిల్లిలాగ ఎంతకాలమిలా సంక్రమణంచేయడం-

పోనీ విషయంపైనారచనాసామర్థ్యంవుంటే అదేరక్తి కడుతుందంటాడు మరోమిత్రుడు- రచనాసామర్థ్యమెలా అలవడుతుంది- దానికేవో ఉన్నతమయిన జీవితశక్తి, ప్రకృతి సౌందర్యారాధనా, భావగాంభీర్యం, భావ శౌకుమార్యం, సౌందర్య లాలిత్య పద గుంభనం, సంస్కృత మిశ్రిత స్వతంత్ర సమాన కల్పనా సామర్థ్యం, కవినమయం, కవితావేశం, యింకా ఏవేవో మనకర్థంకావు, అవగాహన చేసుకోలేని విషయాలన్నో తెలుసుకుంటేగాని, ఆరచనాసామర్థ్య గగనకుసుమం మనకందివచ్చేప్రమాని కుండవద్దు-

ఇలా అహోరాత్రాలు, ఆహార్నిశలు, నెలలు ఋతువులు వత్సరాలుగా సాహిత్యపరస్వతి గురించి కలలుకంటూ ఆమెను ఆరాధించడానికను దైనమార్గం అన్వేషిస్తూ, క్లైమ్స్‌లో పడ్డ యీగలాగ కొట్టుకుంటూ, చింతుకుంటూ, గింజుకుంటూవున్న రోజులలో, గ్రుడ్డివాడికి చూపుకలిగినట్టు, కన్నుపొడుచుకున్నా కనుపించని అంధకార బంధురమయిన కారుచీకటిలో కాంతికిరణంలాగ భావకవిత్వం, అభ్యుదయకవిత్వం అధునిక కవిత్వం అనే తెలుగులు కనుపించేయి- మొదటిలో యిది భావకవిత్వ తుషారంక్రింద ప్రారంభించినా తరువాత సారస్వతప్రపంచంలో గాలిమరారంలాగ మారి నుడిగాలిజోరులో యువకులందరిని తన ఆవరణలోకి లాక్కొంది. అందుకే యిప్పుడిప్పుడు యువకులందరు శ్రీ శ్రీచెప్పినట్టు వ్యాకరణ విషవలయంనుంచి బయటపడినశిశువులవలె నిఘంటువులుదాటి ఛందోనర్వపరిష్వంగం వదలి స్వేచ్ఛగా సులభశైలిలో గేయాలువ్రాస్తున్నారు. ఈకవిత్వానికి భావప్రధానమేకాని భాషాప్రాధాన్యం అంతగా అక్కరలేదట. ఇది నిజంగానాలాంటి భాషాపరిజ్ఞానం అంతగాలేనివేద భావులకు బ్రహ్మాండమయినపెన్నిధిలాంటిదే. పరిగమలు అవసరం లేకుండా సంగీతం నేర్చుకోకుండ సుటువు.

అందువల్ల సారస్వతసముద్రంలో ప్రయాణంచేయ్యడానికి ఛందోబద్ధనిబంధన. యతిప్రాసల యీతిబాధలేని అధునిక భావకవిత్వమనే నావ లంభించింది కనుక యిటువైన సాహిత్యసాగర సాహసయాత్రకు పన్నాలు సాగిస్తాను.

సైన్యంలో జాతీయ కేడెట్ కోర్‌కు వారికి స్థానం

10 శాతి రిజర్వు చేయబడునని శ్రీ మహావీరత్యాగి

కలకత్తా, అక్టోబరు 21

కేంద్ర రక్షణ శాఖామంత్రి శ్రీ మహావీరత్యాగి భారత సైనిక దళంలోనికి చేర్చుకోబడే వారిలో 10 శాతి జాతీయ కేడెట్‌కోర్ నుండి తీసుకోబడుతారని చెల్లడించారు. విద్యార్థుల ఎక్కువసంఖ్యలో యిందుచేరేటట్లు ప్రోత్సహించడానికే ఈ నిర్ణయం గైకొనబడినదని శ్రీ త్యాగి అన్నారు. ప్రస్తుతం 1,28,000గానున్న ఈ కోర్ సంఖ్యాబలాన్ని వచ్చే అయిదేండ్లలో 3,00,000కు హెచ్చించాలని కూడా నిర్ణయించబడిందన్నారు.

అంతర్జాతీయ లీగల్ మెట్రోలజీ కమిటీ సభ్యత్వం

ఇండియాకు కూడ లభించిన వైనం

న్యూఢిల్లీ, అక్టోబరు 21

అంతర్జాతీయ లీగల్ మెట్రోలజీ కమిటీ సభ్యత్వం ఇండియాకు లభించినట్లు నేడు విడుదలచేయబడిన అధికార ప్రకటన తెలియ చేస్తున్నది.

ఇటీవల స్వీట్జర్‌లో జరిగిన లీగల్ మెట్రోలజీ అంతర్జాతీయ సంస్థ తొలి సమావేశం బెల్జియంకు చెందిన ఎం. జాలోబ్‌ను అధ్యక్షునిగా ఎన్నుకొన్నది. ఫ్రాన్సుకు చెందిన ఎం. కోస్టమన్నాను అంతర్జాతీయబ్యూరోకు డైరెక్టరుగా ఎన్నుకొన్నది.

నాగులకు ప్రత్యేకంగా స్వాతంత్ర్యంఇవ్వబడదు

మిగతా దేశీయులలో వారుఒకభాగమేనని ప్రధాని నెహ్రూ

దిబ్రూగర్, అక్టో 21

నాగులుకూడ ఇతర భారతీయులవలెనే స్వాతంత్ర్యం కలవారనవారికి ప్రత్యేకంగా స్వాతంత్ర్యాన్ని ప్రసాదించడమనే ప్రసక్తిలేదని ప్రధాని నెహ్రూ ఇక్కడ ప్రకటించారు-

ప్రధానినెహ్రూ జోర్హాట్ కోర్టు మైదానంలో బ్రహ్మాండమయిన సభలో ప్రసంగించారు-

ఈసభలో ప్రసంగించడానికి ముందు కోహిమా. మోకాక్‌చుంగ్ సబ్‌డివిజన్‌ల అన్ని నాగవర్గముల కుచెందిన 52 మంది నాగప్రతినిధి వర్గం జోర్హాట్‌సర్‌క్యూట్‌హౌస్‌లో ప్రధాని నెహ్రూను ముప్పదినిమిషాల సేపు కలిసినది-

ప్రధానినెహ్రూ నాగప్రజలు స్వాతంత్ర్యాన్ని కోరడంలో అర్థంలేదని భారతదేశం స్వతంత్రమయినప్పుడే నాగప్రాంతం స్వతంత్రమయినదని ఇది భారతదేశంలో అంతర్భాగమని స్పష్టంచేశారు వీరికి. ధైర్యవంతులు నిరాడంబరులను నాగలంటే తమకు చాలాప్రీతిఅని శాంతియుతపద్ధతులద్వారా వీరి విశ్వాసాన్ని దూరగొనాలని కోరినారు- ప్రధానినెహ్రూ నాగపర్వత ప్రాంతాలలోగల నాగులందు శాంతియుతంగా న్యాయనిబంధనల ఉల్లంఘింపకుండా ఉండువారని ఎట్టి ఇబ్బందిలు గురిచేయరాదని సైనిక అధికారులను ఆదేశించారు-

అస్సాం మరియు ఈశాన్యసరిహద్దు ప్రాంతంలోఉండే కొండజాతివారిని గూర్చి వీరినమన్య ఒక్క అస్సాం రాష్ట్ర సమస్యగానే భావించుటకు వీలులేదని ఈశాన్యభద్రతపూర్తి భారతదేశంపైఉన్నదని వీరికి అన్నఅవకాశాలను సౌకర్యాలనుకల్పించి అభివృద్ధిపొందేలా ప్రభుత్వం తోడ్పడగలదని వీరిసాంప్రదాయాలు ఆచారాలు సంస్కృతికి ఎట్టిభంగం కలిగింపబడగలదని నూదించారు-

అస్సాంలో పారిశ్రామిక విస్తరణ అవకాశాలు చాలా కలవు- కాకపోతే పౌరశ్యాల అభివృద్ధి తరుపట ఇక్కడి సమాజసంబంధాలకాగా వినియోగించు కొనుటతో ఈరాష్ట్రం బాగాఅభివృద్ధిచెందగలదు అని పేర్కొన్నారు నెహ్రూ-

తూ॥ పాకిస్థాన్‌కు ఇండియా బియ్యం

కలకత్తా, అక్టో 21

భారత ప్రభుత్వం తూర్పు పాకిస్థాన్‌లోని ఆహార పరిస్థితిని బాగు పరచడానికి 2వేలటన్నుల బియ్యాన్ని యిస్తున్నది. ఈస్టర్న్ రీజియన్ ఆహార డైరెక్టరేట్‌నుండి ప్రత్యేకరైళ్ళద్వారా తూర్పుపాకిస్థాన్‌లోని వివిధప్రాంతాలకు ఇప్పటికే 1800టన్నుల బియ్యం పంపించబడినవి. మిగిలిన 200టన్నుల బియ్యం నేటిరాత్రి పంపించబడుతున్నవి-

25న ఇథోపియా చక్రవర్తిరాక

ఇండియాలో మూడు వారాల పర్యటన

న్యూఢిల్లీ, అక్టో 21

ఇథోపియా చక్రవర్తి హైలాసెలస్సీ మూడు వారాల భారతదేశ పర్యటననిమిత్తం అక్టోబర్ 25వ తేదీన బొంబాయి వస్తారు.

ఆయన నగరంలో కొన్ని కార్యక్రమాలలోపాల్గొన్న తరువాత అక్టోబర్ 27వ తేదీన పూనాకు బయలుదేరి వెడుతారు. ఆయన మద్రాసు, బెంగుళూరు, ఆగ్రాలలో పర్యటించి నవంబర్ 6న ఢిల్లీచేరుకుంటారు.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాని, ఇతర కేంద్ర మంత్రులు, విదేశీ రాయబారులు ఆయనకు స్వాగతమిస్తారు. నవంబర్ 10న ఆయన భాక్రానంగల్ ప్రాజెక్టును సందర్శిస్తారు.

పాంగ్రామికోత్పత్తుల అభివృద్ధి

ఈ ఏడు ప్రథమార్థ భాగం వివరాలు

న్యూఢిల్లీ, అక్టో 21

1956 వ సంవత్సరపు ప్రథమార్థ భాగంలో ఇండియాలో పారిశ్రామికోత్పత్తి చాలా అభివృద్ధి చెందింది. మొదటి ఆరునెలలలో పారిశ్రామికోత్పత్తి సగటునూచిక 127.9 నుంచి 136.6 కి పెరిగింది. 1955 వ సంవత్సరపు ప్రథమార్థ భాగంలో కంటే నూచిక సూటికి 9.3వంతులు పెరిగింది. క్రితం అర్థసంవత్సరంలోకన్న సూటికి వంతులు అధికమయింది-

బొగ్గు, సిమెంటు, మోటారువాహనాలు, సైకిళ్ళు, సైకిళ్ళవిడిభాగాలు వస్త్రములు, కట్టు మిషన్లు, డీసెల్ ఇంజన్లు, తరిమెనపరికరాలుపరైరా ఇంజనీరింగు పరిశ్రమలు, రేడియోలు పంఖాలు వగైరా విద్యుత్పరికరాలు కాస్టిక్‌సోడా, సోడాఆష్‌మొదలైన రసాయన పరిశ్రమలు, గాజుసామానుమాయపట్టు, రిఫ్రాక్టరీలు వీటిఉత్పత్తి ఎంతో అభివృద్ధి చెందింది- కాగా లాంతర్లు, పవర్ అల్కాహాలు, పారిశ్రామిక ఆల్కాహాలు, మీటర్లు, వినోలియంల ఉత్పత్తి తగ్గింది.

1956 వ సంవత్సర ప్రథమార్థ భాగంలో పరిశ్రమలఅభివృద్ధి, అదుపు చట్టాలక్రింద 169 లైసెన్సులు మంజూరు చేయబడినాయి- వీటిలో నూతన పారిశ్రామిక సంస్థల స్థాపన నిమిత్తం 68 లైసెన్సులు, పాత పారిశ్రామిక సంస్థల అభివృద్ధి నిమిత్తం 91 లైసెన్సులు,కొత్తవస్తువులతయారీ నిమిత్తం 21 లైసెన్సులు మంజూరు చేయబడినాయి.

ఉక్కు, సిమెంటు

1955 ప్రథమార్థ భాగంలో 6.37 లక్షల టన్నుల ఉక్కుతయారుకాగా 1956 ప్రథమార్థ భాగంలో 6.43లక్షల టన్నుల ఉక్కు తయారైంది. 1955 జనవరి, జూన్‌లో 21.30 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తి కాగా, ఈఏడు మొదటిఆరునెలలలో 24.62 లక్షలటన్నులసిమెంటు ఉత్పత్తిఅయినది. 1955 వ సంవత్సరం మొదటి ఆరునెలలలో 191.9 లక్షల టన్నుల బొగ్గుఉత్పత్తిఅయితే 1956 సంవత్సరపు మొదటి ఆరునెలలలో 196.5 లక్షలటన్నుల బొగ్గు ఉత్పత్తిఅయింది ఇదేవిధంగా మిల్లువస్త్రములు, 1956 వ సంవత్సరం మొదటి ఆరునెలల్లో క్రింద పేడు ప్రథమార్థ భాగంలో కన్నా 7 కోట్ల 60 లక్షల గజాలు అధికంగా ఉత్పత్తిఅయాయి ఇంజినీరింగు పరిశ్రమలలో కూడా ఉత్పత్తి బాగా అభివృద్ధిఅయింది.

మోటారు వాహనాలు, సైకిళ్ళు

1955 జనవరి ఆగాయతు జూన్ వరకు 11,000 మోటారు వాహనాలు ఉత్పత్తికాగా 1956 జనవరి నుంచి జూన్‌వరకూ 15033 మోటారువాహనాలు ఉత్పత్తిఅయినాయి- సైకిళ్ళ ఉత్పత్తి 2,20,000 నుంచి 2,91,000 పెరిగింది. క్రిందపేడు ప్రథమార్థ భాగంలో 35,452 రేడియోలుతయారు కాగా, ఈ ఏడు మొదటి ఆరునెలలలో 71,343 రేడియోలు తయారైనాయి-

బుల్గానిన్ లేఖ

మ్యూనిక్, అక్టో 21

రష్యాప్రధాని మార్షల్ బుల్గానిన్ తమస్నేహ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు ఒకలేఖద్వారా అటమిక్ పాటవపరీక్షలను ఆపుకోయడంకొరకు సత్వర ఒప్పందానికిరావాలని అభ్యర్థిస్తున్నట్లు తెలియవేశారని టాస్ వార్తానంస్థ భోగట్టా.

దేశసర్వతోముఖాభివృద్ధికి ప్రజా సహకారం

అనేక సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి తోడ్పడునని శ్రీ నెహ్రూ

దిబ్రూగర్, అక్టో 21

ప్రధాని నెహ్రూ దిబ్రూగర్‌పోలో గ్రౌండ్స్‌లో 25,000మంది హాజరైన సమావేశంలో ప్రసంగిస్తూ ప్రజల పూర్తిసహకారంతో ప్రభుత్వం అనేక సమస్యల్ని పరిష్కరించగలదని అన్నారు- ఆ విధంగా దేశసర్వతోముఖ అభివృద్ధికి దోహదం జరగగలదన్నారు.

ప్రజల సహాయంతో భారతదేశం వివిధరంగాలలో తన కార్యకలాపాలలో విజయాన్ని సాధించగలదని శ్రీ నెహ్రూ అన్నారు.

ప్రధాని నెహ్రూ యిక్కడికి రాగానే ప్రజల తరపున సన్మానపత్రం సమర్పించబడింది- ఒక కొత్త రైల్వేలైనును వేయాలనీ, ఒక వదీలోయ ప్రాజెక్టును నిర్మించాలనీ, అస్సాంలో ఒక నూనె శుద్ధి కార్మాగారాన్ని నెలకొల్పాలనీ ఆ సన్మానపత్రంలో ప్రధాని కోరబడినారు.

65నిమిషాలపాటు ఆసమావేశంలో ప్రసంగించిన ప్రధాని నెహ్రూ అన్ని వర్గాలసహకారాన్నాశించి అభ్యర్థించారు.

బ్రహ్మపుత్రానది వరదల్ని నిరోధించి దిబ్రూగర్‌ను ప్రమాదంనుండి కాపాడాలని ఆయనన్నారు.

ఇంతవరకూ నాగలాన్ని కల్గిస్తూ ఉన్న ఈ నదిని ప్రజల శ్రేయస్సుకొరకు వినియోగించుకొనవచ్చునని ఆయనన్నారు.

ఉప్పు పరిశ్రమ అభివృద్ధి

మద్రాసు, అక్టోబరు 21

ఇండియా ప్రభుత్వపు ఉప్పు కమిషనుకు శ్రీ ఎన్-సి- అగర్వాల్ అధ్యక్షతన మద్రాసు, ఆంధ్ర, తిరువాన్కూర్ కొచ్చిన్ ప్రాంతీయ ఉప్పు సంఘాలు ఇక్కడ సమావేశమైనాయి- పైమూడు రాష్ట్రాలలో ఉప్పు ఫ్యాక్టరీలకు ఈ మిగువ పద్దుల క్రింద కావలసిన ఖర్చుకు వారు ఆమోదించారు:

పరిశోధనాలయాలు, సమూనా క్షేత్రాలస్థాపన, ఉప్పునీరు సరఫరా అభివృద్ధి, కోడ్లు, గట్లు, కరికట్టలు మరమ్మత్తు, కార్మిక సంక్షేమం.

1957-58 లో ఈ ప్రాంతంలో సెన్సుద్వారా 10 లక్షలు పోగువుతుందని అంచనా వేయబడింది. కాగా మరని 15 లక్షల రూపాయలు వ్యయం ఈ క్రింది విధంగా మంజూరు చేయబడింది.

మద్రాసు 8.1 లక్షల రూపాయలు, ఆంధ్ర 4.4 లక్షల రూపాయలు, తిరువాన్కూర్ కొచ్చిన్ 2.4 లక్షల రూపాయలు.

ఆంధ్రప్రదేశ్ నాయకుని ఎన్నిక కోలాహలం

ఎవరికి మెజారిటీ ఉన్నదీ తెలుసుకొనడానికి రహస్య బ్యాలెట్ పద్ధతి

కర్నూలు, అక్టో 21

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ నాయకుని ఎన్నికకై ఈ సాయంత్రం అంతరంగిక సమావేశమై రహస్య బ్యాలెట్ జరుపబడినది.

నేడు ఇక్కడికి చేరుకొన్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీయుత నారాయణ అగర్వాల్ పరిశీలకులతో మాట్లాడుతూ పార్టీసభ్యులను న్యాయకత్వమునకై ఒకరిని సూచించ మనడానికి మారుగాముందు ఎవరెవరికి ప్రిఫరెన్స్ ఇవ్వదలచినది రికార్డు చేయమని కోరబడగలదని ఈ విధంగా రహస్య బ్యాలెట్‌లో ఎవరెవరికి ఎంతబలం ఉన్నది తెలుసుకొన్నపిదప మెజారిటీగల అభ్యర్థి పద్ధతి ప్రకారం నాయకత్వానికి ప్రతిపాదింపబడి ఎన్నికయినటుల ప్రకటించబడగలదని, రహస్య బ్యాలెట్ వివరాలు వెల్లడి చేయబడవని తెల్పినారు.

శ్రీయుత నారాయణ నేడు నాయకత్వానికిపోటీపడుతున్న బి.గోపాలరెడ్డి, సంజీవరెడ్డిగారలతోసహా పలువురు శాసనసభ్యుల కలిశారు- కాంగ్రెస్ హైకమాండ్ నాయకునిఎన్నిక ఏకగ్రీవంగా జరుగాలని ఈఎన్నికలో ఎట్టి విద్వేషాలు మిగిలి ఉండరాదని కోరుతున్నదని తెలిపారు.

తొలి వార్తలు

పార్టీ సమావేశానికి ఇంకా అరగంటలో మిగిలిఉన్నాయి- మెజారిటీ ఓట్లు రావడం అనుమానాస్పదమని భావించే పోటీదారులు ఈ పోటీనుండి విరమించుకొనగలరన్న ఆశ అంత గట్టిగాలేకున్నా ఇంకా కొంత పీడిస్తూనే ఉన్నది.

శ్రీ కె-వి- రంగారెడ్డి మినహా తెలంగాణా ఎం-ఎల్-ఏ- లంతా ఈ సమావేశంలో పాల్గొనడానికివచ్చారు

ఆంధ్ర హైదరాబాద్ శాసనసభల స్పీకర్లు పార్టీసమావేశంలో పాల్గొనే విషయమై ఇంకా ఎట్టి నిర్ణయానికి రాలేదు. ఈ విషయమై శ్రీయుత నారాయణ సలహాను తీసుకొనగలరు.

దేశవ్యాప్తంగా ఇతరపార్టీలతో ఎన్నికల ఒప్పందం

సోషలిస్టుపార్టీ చేసుకొనదని డా॥ లోహియా

అలహాబాద్, అక్టో 21

భారతసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు డా॥ రామమనోహర్‌లోహియా తన పార్టీ మరేయితరపార్టీతోనూ వచ్చే జనరల్ ఎన్నికలకొరకు ఒప్పందాన్ని చేసుకొనే అవకాశం లేదని అన్నారు.

ఇక్కడ విలేఖరులతో మాట్లాడుతున్న డా॥ లోహియా ఈసారి ఓటర్లు ఎక్కువవిజ్ఞతనుకలిగి ఉండాలనీ స్వంత వ్యవహారాలలోనే ఎక్కువగా నిమగ్నం కాకుండా వాస్తవంగా ప్రతిపక్షంగా పనిచేసే వారికే ఈసారి పార్లమెంటుకు పంపించాలని అయనన్నారు.

దేశమంతటా 300 నుండి 600 మంది అభ్యర్థుల్ని ఎన్నికకు నిలపాలని కానుఆశిస్తున్నానని ఆయనన్నారు.

రాత్రి రైలులో డా॥ లోహియా బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

రష్యా, చైనాలతో బ్రిటన్ వాణిజ్య సంబంధం

వాంఛనీయమని శ్రీ బెవాన్ ఆశయం

లండన్, అక్టో 21

వామపక్ష కార్మిక నాయకుడు శ్రీ అనూరిన్ బెవాన్ ఇక్కడ గత రాత్రి తమ ప్రభుత్వం అమెరికా వైపు చూపుతున్న పక్షపాత వాణిజ్య సంబంధాలను విమర్శిస్తూ, బ్రిటిష్ ప్రభుత్వము యూరపు రాజ్యాలతో సాధారణ వాణిజ్య సంబంధాలను పెంపొందించుకొనుటకన్నా రష్యా, చైనాలతో వ్యాపారపరమైన అభివృద్ధి చేసుకుంటే లాభదాయకంగాఉండునని ఉద్ఘాటించారు.

శ్రీ బెవాన్ ఇంజనీరింగు వాణిజ్య పండ్రల మహమిలో ప్రసంగిస్తూ ఇంకా ఇలా అన్నారు:

"వర్తమానదశలో బ్రిటన్ ఆర్థిక సైనిక ఇబ్బందులలో చిక్కుకుపడియున్నది. దీనికంతకీ కారణం నేడు మన ప్రభుత్వాన్ని చేబూనిన నాయకులు అమెరికావట్ల అతిసాన్నిహిత్య భావాన్ని నెరపడమేగాని వేరుకాదు. బ్రిటన్‌లో ఇంతవరకు వ్యాపార సంబంధాలుగల దేశాలన్నీ బ్రిటన్ కన్నా ఆర్థికమాంద్యతకలిగిఉన్నవి! ఇంతవరకు అమెరికాలో మా ప్రభుత్వము ఏదైనా వాణిజ్య సంబంధము రష్యా, చైనాలతో చేయకూడదని చేసుకున్నట్లయితే దానిని నడలించవలసి వస్తుందని శ్రీ బెవాన్ వ్యక్తపరచారు.

ప్రభుత్వోద్యోగులకు ఇళ్లు

న్యూఢిల్లీ, అక్టో 21

కేంద్ర ప్రభుత్వోద్యోగులకు గృహనిర్మాణానికి ఋణాలుమంజూర

రేడియో

హైద్రాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

మంగళవారం, అక్టోబరు 23

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి) 7-0 తె-వా, 7-15 కార్యక్రమ వివరణ జయా రామానుజం, 7-45 క-వా, 8-00 ఆ-వా, 8-15హిం-వా, 8-30 ఉమాశశి బాలేరావ్: రాగ్ భైరవ్ విలంబిత్ (ఏక్ తాల్) 8 45 జైనుల్ అబేదిన్: ఘజల్, గీత్ 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 మిశ్రమాధురి (రి), 12-50 సు-వా, 1-00 సరోద్ (రి), 1-10 గేయమంజరి(రి), 1-50 తె.వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 5 30జైనుల్ అబేదిన్: ఘజల్ గీత్ 5-40 స్థానిక వార్తలు 5-45 హిందూస్థానీ సంగీత పాఠం 6-00 మరాఠీలో కార్యక్రమము 6-30 గ్రామసీమ, గీతావళి: ఎం. శ్రీనివాసరావు వార్తలు, అభిప్రాయాలు బజారుధరలు, వాతావరణము 7-00 తె-వా 7-15 గ్రామసీమ, సమృద్ధి సాధనకి ఎరువులు; ప్రకృతి సిద్ధమైన ఎరువులు, ప్రసంగము, గీతావళి: ఎం- శ్రీనివాసరావు 7-30 ప్రసంగము (హిందీ) 7-45 అక్బర్ వర్సిమిలా, శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ, ఉర్దూ) 7-50 జైనుల్ అబేదిన్: ఘజల్, గీత్ 8-00 ఉమాశశి బాలేరావ్: ఖయాల్ యమన్ కల్యాణ్ విలంబిత్ (ఏక్ తాల్)8-15 అంబాప్రసాద్:ఖయాల్ 8 30ఐక్యరాజ్యసమితి దినోత్సవం, రాష్ట్రపతి సందేశం 9-03 ఆం-వా, 9-15 ఉ-వా, 9 30 నాటిక (ఉర్దూ) 10-05 ఉమాశశి బాలేరావ్: ఖయాల్ బసంత్ (ఏక్ తాల్) 10-15 అంబాప్రసాద్: ఖయాల్ సుహా(ఏక్ తాల్) 10-30ప్రసార సమాప్తి.



MASTHANA DURBAR BATTI
AWARDED GOLD MEDALS FAMOUS ALL OVER INDIA.
మీ యిల్లు అంతా కాకాపూల సువాసన కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మీ మనస్సు ఆనందం కావాలంటే
మస్తానా దర్‌బార్ బత్తినే వాడండి
మైసూర్ ఐ. అగర్ బత్తి వర్క్సు సికింద్రాబాద్.

నొనెహాల్ గ్రైప్ వాటర్
పిల్లల కుందిరోగాలలో ఉపయోగపడును.
నొనెహాల్ బేబీటానిక్
పిల్లల కుందిరోగాలలో ఉపయోగపడును.
- మలబద్ధకం
- అపచనం
- పాలపోయడం
- విరోచనాలు
- పండ్లు వచ్చుట
- యకృతుమిత్ల పెరుగుట
- నిద్రలోభయపడుట
- నోరు వచ్చుట
- సొట్టకాయట
- దాహం
- శారీరిక దౌర్బల్యం
- బాలక్షయ
- ఎముకమెత్తబడుట
- చిగుళ్లవాయుట
- రోగానివారణా నంతర దౌర్బల్యం
- గజ్జి
- జొట్టవాపును
- నోరువచ్చుట
- పదికము-చర్మ
అహమద్ అండ్ కంపెనీ
హామదర్శ దవాఖానా (రి) ఉప్పు బ్యాపారీస్
పూర్వ ఎజెంటు కాక్షుర్ల్ వర్తకులు

వెనుకబడిన మనస్తత్వము

శ్రీ జి.సత్యనారాయణ

మన రాష్ట్రాంగము కులమత, వర్గ విచక్షణా రహితంగా, వెనుకబడిన కులాలు, నిమ్న, అడవి జాతుల ప్రజల మినహాయించి మిగతా వారందరకు సమాన సదుపాయములను కలుగజేస్తుంది. వారికి కొంత కాలము వరకే ఆ సదుపాయములను అమలు పరుపగలదు.

శ్రీ కాలేల్కరు అధ్యక్షతన నియమించబడిన వెనుకబడిన తరగతుల సంఘము తన నివేదిక ద్వారా దేశంలో 2,399 వెనుకబడిన కులాలుగల వనియు, మొదటి 913 కులాలవారి జనాభా 11,50,00,000 వరకు గలదని తెలియచర్చింది. వీరుగాక నిమ్న, అడవి జాతులవారి జనాభా 7 కోట్ల వరకు గలదు. స్త్రీలనందరిని వెనుకబడిన వారిగా నిర్ణయించడమైనది. స్త్రీలు అర్థికంగా వెనుకబడి వుండడము, విద్య, సాంఘిక, రాజకీయ రంగాలలో తగినంతమంది లేకపోవడము వారి నిర్ణయమునకు హేతువు కాగలదు.

వీరి అందజాల ద్వారా 100 కి 75 మంది వెనుకబడినవారు గలరు. అభివృద్ధి చెందిన కులములందు సహితము 100 కి 75 మంది వెనుకబడిన వారుండగలరు. అలా లెక్కిస్తే మొత్తము మీద దేశములో నూటికి అర్హులు మాత్రమే వృద్ధి చెందినవారు కలరని ఊహించవచ్చును.

ప్రథమ, ద్వితీయ,తృతీయ,చతుర్థ తరగతులు గాగల ఉద్యోగములందు వెనుకబడినవారికి 25,33,40,40 శాతములవరకు క్రమంగా కేటాయించాలని, ఇంజనీరింగు మెడికల్ కాలేజులకు మెట్రిక్యులేషన్ కళాశాలలందు 100 కి 70 సీట్లు వీరికి ప్రత్యేకించవలసిందిగా అపూర్వ పలహా సూచించినారు. ఇవి ఎలా సాధ్యమో వూహాతీతంగా వుంది. ఈ నివేదిక ప్రచురించబడగానే శ్రీ మండల్‌గారు తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చిన తరహా చూస్తే, వీరి నివేదిక తిరస్కారానికు పోయేందుకు సిద్ధపర్చబడినట్లున్నది.

వెనుకబడిన వారియెడ ప్రత్యేక శ్రద్ధ చూపుటలో ఎవరికీలాంటి అభ్యంతరముండబోదు. కాని వెనుకబడిన ప్రజలుగా నిర్ణయించేందుకు కులాన్ని ప్రాతిపదికగా తీసికొనడము అర్థరహితంగాను, గర్హ్యంగా ఉండడమే గాకుండా, కులత త్వాలను రూపు మాపేందుకు వీలుబడదుగదా, వాటిని వృద్ధిచేసేందుకు సదవకాశములను కల్గిస్తుంది.

పంపన్నులు, పేదలు, రెండు వర్గాల వారియందుగలరు. ఆర్థికంగా వెనుకబడినవారే కలానికి చెందినను తగిన ప్రత్యేక సదుపాయములు కల్గుగజేయుట శ్రేయోదాయకమేగాక సమంజసంగా వుండగలదు. కుల తత్వము నశిస్తుంది. అటు పై కులము పేరిటేర్పడి వెనుకబడిన మనస్తత్వము పెరికి వేయబడుతుంది.

తెలివి, యోగ్యతలు గలిగి, పేదవాడై బ్రాహ్మణుడు కావడమువలన అతనికి కళాశాలయందు సీటు నిరాకరించుట విచార గ్రస్తమైన విషయము-

ప్రతి నగరమునందు కులముల పేరతో ఏర్పడినవిద్యార్థివసతిగృహాల ప్రారంభోత్సవములకు, వార్షికోత్సవములకు,మంత్రులు హాజరవుట, వాటి యజమానులమొరలాలకించి,ప్రభుత్వ ధన సహాయ మొసరించే విధానము, కుల, మత, వర్గ రహిత ప్రేయోరాజ్యము ఉరక్ సామ్యవాద పద్ధతి నమూన స్థాపనకు దారితీస్తుందని భావించి, ఆ విధానాన్ని ప్రజలను నమ్మమని అడగడంచూస్తే పిల్లికండ్లు మూసుకొని పాలు త్రాగుచూ తనవారు చూడరుగదాయని తలపోసే విధంగా వుంది.

ఈ పద్ధతి ద్వారా కుల తత్వాలకు గోరిక్కట్టడ సాలవుంచి ఎన్నికలందు స్వకీయ ప్రయోజనాలకు, కుల పెద్దలను ఉపయోగించుకొనేందుకు తయారవడము నిందార్హము కాగలదు- రాబోవు ఎన్నికలలో తమ కులాల ప్రాతినిధ్యానికని కొన్ని సంఘాలవారు ఢిల్లీవరకు వెళ్ళినారు- ప్రతి కులమువారు శాసనసభలలో తమ ప్రాతినిధ్యానికి సిద్ధులాడుతున్నారు- కాంగ్రెసు వారవుడే 15 శాతము వరకు 500 లటిక్కెట్లు స్త్రీలకు ప్రత్యేకించారు- గత హైదరాబాదు, సికింద్రాబాదు మున్సిపల్ ఎన్నికలలో ముస్లిములకు కాంగ్రెసు కొన్ని సీట్లను కేటాయించింది-

డి. బి. ఆర్. మిల్లు కార్మికులడిమాండ్లు

మేనేజిమెంటుతో కార్మిక ప్రతినిధుల చర్చ

హైదరాబాదు, అక్టోబర్ 21

ఐ. ఎన్. టి. యు. సి. వర్కింగ్ ప్రెసిడెంట్ బి. నంజీవరెడ్డి డి. బి. ఆర్- మిల్సు వర్కర్స్‌యూనియన్ అధ్యక్షుడు శ్రీ- సుదర్శన్ ప్రధాన కార్యదర్శి వి- అర్జున్‌రావు మేనేజిమెంట్ ప్రతినిధులుకలసి కార్మికుల డిమాండ్లు చర్చించారు- వేతనాలు సమానత ఐ- జి- లో ఇవ్వాలని కోరినారు-

మేనేజిమెంటు కార్మికుల ఇబ్బందులను విచారించి తన సానుభూతిని ప్రకటించడంతోపాటు పరిశ్రమ యొక్క ప్రస్తుతస్థితిగతులనువివరించి కార్మికుల వాంఛితాల ఇప్పట్లో అంగీకరించే వీలులేదని తెలిపినది.

కార్మిక నాయకులు కార్మికుల సంతృప్తి పరచాలని మేనేజిమెంటు వారిని కోరినారు.

శ్రీకృష్ణమీనన్

న్యూఢిల్లీకి ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 21

పోర్టుఫోలియో లేని భారతమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ కైరోనుండిన్యూఢిల్లీకి బయలుదేరే ముందు నిన్న మధ్యాహ్నం ఈజిప్టు అధ్యక్షుడు నాసర్‌ను కలిశారు. సుమారు 90 నిమిషాలపాటు మీనన్ - నాసర్ సూయజ్ సమస్యను చర్చించారు. కైరోలోని ఇండియా రాయబారి అలీయావర్జంగ్ కూడ ఈ సమావేశంలో పాల్గొంటారు.

రిపబ్లికన్‌పార్టీ విదేశాంగవిధానం

అడ్లాయిస్టీవెన్‌సన్ విమర్శించినాట్, అక్టోబర్ 21

అమెరికా అధ్యక్షపదవిఎన్నికలలో డెమాక్రటిక్ అభ్యర్థిగా పోటీపడ్డున్న అడ్లాయిస్టీవెన్సన్ యిక్కడొక సమావేశంలో ప్రసంగిస్తూ రిపబ్లికన్ పార్టీ విదేశాంగ విధానాన్ని విమర్శించారు.

సూయజ్ కాలువ వివాదాన్ని ప్రస్తావించి ప్రెసిడెంట్ జాన్సన్‌ను ఎందుకు చెప్పరు? అని ప్రశ్నించారు. సూయజ్ సమస్యపట్ల ఇక నిర్దిష్టమైన విధానం అమెరికాకు లేదని ఆయన అన్నారు.

విదేశాంగవిధానంలోని యితర అంశాల్ని ప్రస్తావించి ఇండియా స్వతంత్రవిధానంలో కీలకస్థానంలో ఉన్నదని ఆయనన్నారు.

బ్రిటన్, ఫ్రాన్సులతో అమెరికా సంబంధాలు సరిగ్గా లేవని, రెండు శతాబ్దాల క్రితం ఉన్నవిధంగా లేవని స్టీవెన్సన్ అన్నారు.

రామన్న ఎన్నికలలో ముస్లిములకు, క్రైస్తవులకు తామే ప్రాతినిధ్యము వహించగలమనే ధీమాతో వారి కోర్కెల సంగీకరించేందుకు కొన్ని పార్టీలవారు సంసిద్ధమగుచున్నారు- శుద్ధ మతోన్మాదంతో పెంపొంది శ్రీ నెహ్రూగారిచే పలుసారులు నిందింపబడిన అకాలీదళ్ సీట్ల విషయములో రాజీపడి కాంగ్రెసులో లీనమైంది. శ్రీ ఇ. వి. ఆర్- నాయకర్‌గారు తమద్రవిడ కజగము శ్రీ అణాదురాగారి అండతో ఉండగలదని ధీరోసాగా వాగ్దానమిస్తూ ముందుకొచ్చారు- అవరరాను రాజ్యములో శ్రీ రాముని విగ్రహాలను ధ్వంసము చేస్తూ, జాతీయ జెండాలను, ఎడమ కాలితో రాచి బహిరంగంగా తగలెట్టిన ఉన్మత్తుడీ నాయకరుగారు- గత ఎన్నికలలో శ్రీ నాయకరుగారు కమ్యూనిస్టులకు గోడుగు పట్టారు- నేడు కాంగ్రెసుకు కాదు! పూర్తిగా కాదు శ్రీ అణాదురగారిసగద్దెనెక్కించేందుకు శ్రీ నాయకరుగారు పద్ధతు నిస్తూన్నారు- కపటి, కుల తత్వ, కుటిల రాజకీయాలీ విధంగా దొర్లుకుపోతూన్నవి- వీటి కెక్కడొడ్డి నవారు వాటి తాళులను అహంకారము లోనికి కొట్టుకుపోతలసిందే ?

విద్య, ఉద్యోగ సదుపాయాలు కలిగించేందుకు కులాన్నిగాక పేదరికాన్ని యోగ్యతగా గ్రహించాలి. అలాగే రాబోవు ఎన్నికలలో కార్య నిర్వహణదక్షత, సౌమ్యత్వము, విద్య, శీలము, నిస్వార్థ త్యాగము, సేవలనే అర్హతలుగా భావించి వివిధ పార్టీలవారు తమ అభ్యర్థులను నిర్ణయించాలి-

ఆధునిక వ్యవసాయ పనిముట్లు

ఉత్తమమైన నమూనాలకు బహుమతులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 20

వ్యవసాయాభివృద్ధికి ఆధునిక వ్యవసాయ పనిముట్లు అత్యవసరమని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ గుర్తించి, మేలు రకం పనిముట్లను లభించచేయడానికి నమూనాలు తయారుచేసే వారికి, పరిశోధనలు జరిపే వారికి పోటీజరిపి ఈ క్రింద పేర్కొన్న వ్యవసాయ పనిముట్లకు సంబంధించి నమూనాలు తయారుచేసిన వారికి బహుమతులు యివ్వబడగలవని ప్రకటించింది- పరిమాట్ల యంత్రం, వేరుశెనగ తవ్వకపు యంత్రం, విత్తులు చల్లే యంత్రం; ఏకాము; పెళ్లలను విరిచే సాధనం; ప్రతి పంటలో వుపయోగించే పనిముట్లు; బండి చక్రాలు; బస్సు; కాడి, చిక్కములు, జొన్న, బటానీ, చిక్కుడు విత్తనాలను చల్లే యంత్రాలు; ఎద్దులచేత లాగబడే కోత యంత్రాలు; పరిమారు పుష్పు పెంపకానికి పనికివచ్చే యంత్రాలు; పంచదార చెరకు నాటే యంత్రాలు; నూర్పిడి యంత్రాలు; బంగాళ దుంపలనాటేయంత్రాలు.

ఈ పోటీకి నమూనాలు పంపే గడువు తేదీ 1956 సెప్టెంబరు 30 నుంచి 1956 డిసెంబరు 31 వరకూ పొడిగించబడింది-

కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్

రామకృష్ణారావుగారు గవర్నర్‌గా నియుక్తులైనందుకు అభినందన

హైద్రాబాద్, అక్టోబర్ 21

కామర్స్ అండ్ ఇండస్ట్రీస్‌ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ జి.ఎల్. సాంఘి ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారు కేరళ రాష్ట్ర గవర్నర్‌గా నియుక్తులైనందుకు తమ ఫెడరేషన్ తరపున అభినందనల అందజేశారు.

రామకృష్ణారావుగారిరాష్ట్రమునకు దేశమునకు చేసిన సేవ అపారము వీరి సేవను గుర్తించే భారత ప్రభుత్వం ఇట్టి ఉన్నతపదవిని ఇచ్చినదని ఇదిహైద్రాబాద్ ప్రజలందరికిగర్వ కారణమని శ్రీ సాంఘి అన్నారు. ఎట్టివిమర్శకులైనను రామకృష్ణారావుగారు సమర్థులగు పరిపాలకులని వారి వ్యక్తిత్వవ్యక్తిత్వములను గుర్తించకపోరు. శ్రీ రామకృష్ణారావుగారు ఈ నూతన కార్యభారనిర్వహణలో విజయవంతంగా సంతోషప్రదంగా గడుపుదురు గాక.

ఎగుమతి దిగుమతి సలహా సంఘాలు

న్యూఢిల్లీ, అక్టో 21

దిగుమతి సలహాసంఘం నవంబర్ 17 వ తేదీన, ఎగుమతి సలహాసంఘం ఆదివారాడు సమావేశమవుతాయి

ఈసలహాసంఘాల కాల పరిమితి మరో 6 నెలలు పొడిగించబడింది. దిగుమతి సలహాసంఘాలు 1954 నవంబరులో పునర్నిర్మించబడినా యీవాటి కాలపరిమితి అప్పుడు రెండేళ్ళుగా నిర్ణయించబడింది.

హైద్రాబాద్ ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు

గజిటెడ్, నాన్‌గజిటెడ్ ఉద్యోగుల వివరాలు

హైద్రాబాద్, అక్టో 21

హైదరాబాదు ప్రభుత్వ ఉద్యోగులలో 60 శాతమువకుపైగా నెలకు రు. 51 కన్నా తక్కువ ప్రాతిపదిక వేతనాన్ని పొందుతున్నవారే- వీరి సంఖ్య 1955 అక్టోబర్ 1వ తేదీన 80065 మాత్రమేఉన్నది.

ఇక గజిటెడ్ ఆఫీసర్లలో రు. 3 వేలకన్నా ఎక్కువవేతనంగల వారు ఆతేదీనాటికి ఒకరికన్నా ఎక్కువలేరు.

హైదరాబాదు ప్రభుత్వఉద్యోగులు మొత్తం 131851 వీరిలో 120412 నాన్‌గజిటెడ్ 2409 గజిటెడ్ ఉద్యోగులు కలరు.

నాన్‌గజిటెడ్ ఉద్యోగులలో కెలకు రు. కీ నుండి రు. 101 లోపు వేతనాన్ని పొందేవారు- 33,334 గురు కలరు- రు- 101 నుండి రు. 151 లోపు వేతనంకలవారు 10,056 కలరు- ఇక రు. 151 నుండి రు. 201 వరకు వేతనంవున్నవారినంఖ్య 1904 నాన్‌గజిటెడ్ ఉద్యోగులలో రు. 151 నుండి రు. 351 వరకు వేతనంకలవారు 5947 ఉన్నారు-

1955 అక్టోబర్ ఒకటవతేదీన అందించబడిన వివిధశాఖల వివరాల బట్టి నాన్‌గజిటెడ్ ఆఫీసర్‌లు రు- 351 కన్నా ఎక్కువవేతనాన్ని పొందుతున్నారు-

రు. 301 నుండి రు. 351 లోపు వేతనంగల గజిటెడ్ ఆఫీసర్లసంఖ్య 337; రు. 301 నుండి రు. 401 మధ్య వేతనంగల గజిటెడ్ ఆఫీసర్లసంఖ్య 1303 కలదు- రు. 501 నుండి రు. 1001 వరకు వేతనాన్ని పొందుతున్న గజిటెడ్ ఆఫీసర్లు 568 ఉన్నారు- రు 1001 నుండి రు. 1501 లోపు వేతనంగలవారు 156 గురు ఉన్నారు రు. 1501 నుండి రు. 2001 లోపు వేతనంగలవారు 36 గురు కలరు- రు- 2001 నుండి రు. 3001 వేతనం లోఉన్నవారు ఎనిమిదిమంది మాత్రమే కలరు-

సూయజ్ సమస్యపై సంప్రదింపులు

సరియైన ఒప్పందానికి దారితీయవచ్చునన్న ఆశాభావం

అమెస్టర్‌డామ్, అక్టో 21

ఈజిప్టు విదేశాంగమంత్రి ఫౌజి నిన్న విమానంలో ఇక్కడికి చేరుకున్నారు- బ్రిటన్ ఫ్రాన్సు ఈజిప్టు అయుక్త భద్రతామండలి ఆమోదించిన ఆరు అంశాల అనుసరించి సంప్రదింపులు నవంబర్ 12 నుండి సమితి సర్వసభ్య సమావేశం ప్రారంభం కాకముందే జరుగగలదని తాముఆశిస్తున్నామని తెలిపారు ఇక్కడ. ఈజిప్టు పరిష్కారమార్గాలతో ఒప్పందాన్ని కుదుర్చుకొనడానికి ప్రయత్నం జరుగగలదని కూడా వీరన్నారు.

నేటి నుండి 25 వ తేదీ వరకు
తగ్గింపు రేటులపై సా॥ 2 30 గం॥ ప్రత్యేక మ్యాటినీలు
శోభనాచల వారి
"పల్లెటూరి పిల్ల"
(తెలుగు)
తా॥ అంజలి, నాగేశ్వరావు, ఎన్. టి. రామారావు.
అశోక్ — హైద్రాబాద్.
(Trupix)

5 వ వారము
రాజ్ కపూర్ వారి
"జాగ్‌తే రహో"
నటీనటులు: రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారీసన్యాల్, నెమో, మోతిలాల్.
దిల్‌షాద్ హైద్రాబాద్.
(Cima.) నవయుగ రిలీజ్.

16 వ సంయుక్త వారము.
గురుదత్ వారి 'సి- ఐ- డి'
తా॥ దేవానంద్, షకీల్, కె. ఎన్. సింగ్, జానీవాకర్.
ప్యాలెస్ హైద్రాబాద్.
(Trupix) విజయ రిలీజ్.

8 వ సంయుక్త వారము.
మోహన్ సేగల్ వారి 'వ్యాధిల్లి'
తా॥ వైజయంతిమాల, కిషోర్‌కుమార్.
లిబర్టీ హైద్రాబాద్. రాయల్ హైద్రాబాద్.
నేడు 2 ఆటలు:- 6-30, 9-30 గం॥
(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

6 వ సంయుక్త వారము
నవకేతన్ వారి 'ఫన్‌తూష్'
తారాగణం:- దేవానంద్, శీలారమణి, కుమ్ కుమ్.
అశోక్ హైద్రాబాద్. మనోహర్ సికింద్రాబాద్.
(Trupix) జగత్ పిక్చర్స్ విడుదల.

2 వ సహాత్తర వారము
ప్రతిభా వారి "రేచుక్క" (తెలుగు)
తారాగణం: అంజలి, ఎన్. టి. రామారావు.
రాజేశ్వర్ టాకీస్ సికింద్రాబాద్.
నేడు 2 ఆటలు:- 6-0, 9-30 గం॥
(Trupix) భ్రమియా రిలీజ్.

అక్టోబరు 25 వ తేదీ బ్రహ్మాండమైన విడుదల.
ఉత్తమ చిత్రములలో యిది ఒక మణిపూస.
జో యా పిక్చర్స్
బాల సన్యాసమ్మ కథ
(తెలుగు)
తా॥ జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, బాలసరస్వతి, సూర్యకాంతం, జగ్గయ్య, చలం, రేలంగి, గుమ్మడి, కుటుంబరావు, ఛాయాదేవి, బేబి గిరిజ వగైరా.
ఒకే పర్యాయం:
రాజేశ్వర్ రాహత్ కమల్
సికింద్రాబాద్. హైద్రాబాద్. హైద్రాబాద్.
మార్కండేయ వరంగల్.

(పూర్ణా రిలీజ్)

భారత దేశం ఇతర దేశాలకు ఆదర్శం

భారత దేశంలోని సూడాన్ రాయబారి ప్రశంస

కొత్తఢిల్లీ, అక్టోబర్ 21

భారతదేశంలోని తొలి సూడాన్ రాయబారి సయ్యద్ రహమతుల్లా అబ్దుల్లాసూడాన్‌లాంటి యువ దేశాలకు భారతదేశం దక్కని ఆదర్శం కాగలదని అన్నారు.

వీరు భారతాధ్యక్షునికి ఈ వారంలోనే తమ అధికార పత్రాల నమర్పించి ఉండిరి. భారతదేశం తన సమస్యల శాంతియుతంగా పరిష్కరించుకొనగలిగినదని దేశాభివృద్ధికి సూడాన్ ప్రభుత్వం పరిశీలనీయమైన కృషిచేస్తున్నదని భారత నాయకులు ప్రకటించారట్లైనదని అన్నారు.

భారతదేశంతో సూడాన్ కాలాకాలంనుండి వాణిజ్య సంబంధాలు కలిగి ఉన్నది. కాని గత సంవత్సరంలో ఏర్పరచుకొన్న రాయబార సంబంధాలు ఇంకా ప్రధానమైనవి. భారతదేశం స్వాతంత్ర్యం కొరకు ప్రయత్నిస్తున్న దేశాలకు కాగా సహాయపడుతున్నదని అన్నారు వీరు.

కేంద్ర ఆహారశాఖ ఆఫీసు

దక్షిణదేశంలో ఉండాలని కృష్ణప్ప సూచన

బెంగుళూరు, అక్టో 21

కేంద్ర ఆహారశాఖ ప్రధాన కార్యాలయాన్ని దక్షిణదేశంలో నెలకొల్పడం అవసరమని కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ ఎం. వి. కృష్ణప్ప యిక్కడ అన్నారు. ఆ కార్యాలయం మద్రాసులోగాని హైద్రాబాద్‌లోగాని, బెంగుళూరులో గాని నెలకొల్పవచ్చునని ఆయన అన్నారు.

ఉచిత బహుమానం!



నం501 తలనూనె ఉపయోగించు వారికిట్టు రాంబిగా పొడుగుగా అందముగా తుమ్మెదవలె యుండును.

ఒక్క సీసా రు. 2-8-0; 3 సీసాలు రు. 6-8-0 ఒక్క బాటిలు కొంటే 15 నం॥ గ్యారంటీ. రిస్టు వాచి, ఒక కొత్త బంగారు పుంగరం బహుమానం, 3 సీసాలు ఒక్కసారి కొంటే నాల్గు రిస్టువాచీలు, 4 పుంగరాలు బహుమానం. ఇందులో ఏది నచ్చకున్నా ధర వాపస్.

Saniyasi Ayurvedic Pharmacy, (GPH) P. B. 1397, Delhi.

కాతాదార్లు తమ అడ్రెస్ ఇంగ్లీషులో వ్రాయాలి!

BROADWAY AND COMPANY FOR STYLISH TAILORS BASHEERBAGH, HYDERGUDA ROAD

సుగర్ కేన్ క్రషర్స్

విద్యుత్ లేక ఎడ్లతో నడుపవచ్చును.

కార్యశక్తి, 900 నుండి 6000 గంటకు 1 టాను.

గరిష్ట పరిమితిని లాగు శక్తికలిగి ప్రఖ్యాతి చెందినవి. రాబట్టు తయారిచే సమర్థమైనవి. 7 సైజులలో దొరుకును. 4 విద్యుత్ చే నడుపుట కి జంటువులచే నడుపు నమూనాలు.

కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్

కిర్లోస్కర్ వాడి

జిల్లా ఎన్. సతారా.

దీపావళి ఆకర్షణలు

హైక్లాస్ ఉలెన్ సూటింగులు (గాబర్డయిన్ టెస్టెడ్, పనామా పర్లు మొ॥) పార్సిక్స్ రాయన్ & నూలు బుష్‌షర్టింగులు.

నూతనమైన పెద్ద స్టాకు నుండి

మీ అభిరుచికి తగినవి ఎన్నుకొనుడు

ఆర్. పెంటోజి

క్లాత్ మర్చంట్

(A.A) పత్తర్‌గట్టి, ఫోన్: 4769. హైదరాబాద్-(ద)

Edited, Printed & Published by N. Narotham Redd M.A, at the Golkonda Publications Ltd, Hyderabad

భారత దేశ లోహ శిల్ప కళ

శ్రీ ఆర్. పి. సోబర్‌వాల్, యమ్.ఏ

(అఖిలభారత చేతివృత్తులసంస్థ ప్రదర్శన శాఖాధిపతి)

చేతి తయారీ వస్తువులకు భారతదేశం అతి ప్రాచీన కాలం నుంచి ప్రసిద్ధిచెందింది- భారతదేశ చేతి తయారీ వస్తువులలో లోహ శిల్పకళకు విశిష్టమయిన స్థానము ఉన్నది- కళానైపుణ్యం ఇట్టిపడే ఇత్తడిబొమ్మలు, విగ్రహాలు, కరచు వస్తువులు, పూసలు, తీగలతో తయారుచేయబడిన విచిత్రవిచిత్రమయినవస్తువులు లేనిదే ఏ వస్తు ప్రదర్శనంగాని ఏమ్యూజియంగాని పూర్తి అయినదంటే అతిశయోక్తి కాదు. అతి ప్రాచీన సమయినవి, సంప్రదాయ సిద్ధమైన ఈ లోహ శిల్పకళా ఖండాలు మచ్చుకైనా లేనిచోట్లు భారత దేశములో లేదనే చెప్పవచ్చును.

భారతీయులయోక్క ఖనిజశాస్త్ర విజ్ఞానం అపారమయినది- పూర్వకాలంనుంచీ భారతీయులు ఈ శాస్త్రములో సిద్ధహస్తులు. లోహపు బొమ్మలు, ప్రతిమలు, హారతి పళ్ళెములు, దేవాలయ సామగ్రి, ఇంటింటా ప్రతినిత్యమూ ఉపయోగించే పానపాత్రలు, రాజఖడ్గాలు, కత్తులు, డాలులు, ఆయుధాలు రాజచిహ్నాలు, మొదలయిన పలువిధనుందర వస్తువులన్నిటిలోను ఈ లోహ శిల్పకళ పుట్టినదంతూ ఉంటుంది- ప్రజల నిత్యజీవితంలో ఆ కళ ఒక భాగమయినది- లోహాలు లోహశిల్పి చెప్పినట్లల్లా వినే సాధువులు కాబట్టి అతడు సృజనాత్మక శక్తిని తనివితీరా వినియోగించి, ప్రజా ప్రశంసలను పొందగలిగాడు.

సౌందర్యాన్వేషణ మానవుడి స్వభావం- ఏ యుగములో నైనా మానవుడు తన పరిసరాలను, తన ఇళ్ళు వాకిళ్ళను, తనదేవాలయాలను సౌందర్యమయంగా పుండడానికి ప్రయత్నించినట్లు స్పష్టంగా తెలుస్తున్నది. పూర్వకాలపు రాజులు తాము ఉపయోగించే ఖడ్గాలు నగిషీలతో వుండాలని కోరేవారు- సామాన్యగృహస్తు తనఇంట్లో నిత్యం వాడుకునే పాత్రసామగ్రి, ధగధగమెరుస్తూ అందంగా ఉండాలని కోరుతారు. వాడికోర్కెలను తీర్చడానికే లోహ శిల్పులు ఉద్భవించారేమో- వారు తమ సృజనాత్మక శక్తిని, కళానైపుణితో మేళవించి, అపూర్వమైన ఎంతఅయిన పటురకాల వస్తువులను సృష్టిస్తున్నారు- రాజ సౌధాలలోను, సామాన్యగృహాలలోను ఆవస్తువులు కన్పిస్తాయి- అన్ని వర్గాలప్రజలనహాయ, ఆదరణలతో ఈ లోహ శిల్పులు తమ జీవితాలను వెళ్ళదీస్తున్నారు- ఏ యుగంలోని లోహ శిల్పి ఆయుగపు సాంఘిక విశేషాలను తన శిల్పంద్వారా బహిర్గతం చేసేవాడు- సుందరకళా ఖండాలను సృష్టించడానికి, నటనదిశినహృదయులయిన శిక్షకులెంత అవసరమో లోహశిల్పికి పోషకులు అంత అవసరం- అట్టి ఆదరణపున్నప్పుడే ఉత్కృష్టమయిన కళా ప్రావీణ్యాన్ని ప్రదర్శించడానికి అవకాశం ఉంటుంది-

లోహ శిల్ప పరిశ్రమలో అనేక రకాలున్నాయి- భారతదేశంలోని వివిధ ప్రాంతాలలోగల లోహశిల్పులు వివిధరకాల లోహాలను తీసుకొని తమ కళా ప్రావీణ్యంతో వివిధ రకాల పద్ధతులలో ఆ వస్తువులను తయారుచేస్తున్నారు- నమూనాలలోను, చేతలతోకూడా ప్రాంతం ప్రాంతానికీ తేడాలున్నాయి. అయితే అన్నిప్రాంతాల వస్తువులకు విశిష్టతవున్నది-

భారతదేశంలో తయారు చేయబడే లోహ శిల్పకళా ఖండాలలో కంచుతో తయారు చేయబడేవి అతి ముఖ్యమైనవి. కంచు విగ్రహాలు, ప్రతిమలు, చెక్కడాలు అందచందాలలో సాటిలేనివి. దేవాలయాలలోను, గృహాలలోను అవి ఎక్కువగా కన్పిస్తాయి. కంచుతో పోతపోయబడిన దేవతా విగ్రహాలు, దేవాలయంముందు చెక్కడపురుని, అతి అద్భుతంగా వుంటుంది. ఒక్కొక్క విగ్రహాన్ని చూస్తుంటే ఆ మూర్తి అక్కడ ప్రత్యక్షంగా ప్రత్యక్షంచినట్లే వుంటుంది. భావ ప్రకటన అవయవాల పాందిక మొదలైన అన్ని విషయాలను కూడా ప్రత్యేక శ్రద్ధా, భక్తులతో ఆ శిల్పులు ఆ కళా ఖండాలను సృష్టిస్తారు. ఉగ్ర నరసింహస్వామికి వుండే ఆగ్రహం రామునిలోని శాంతం, ఆయా విగ్రహాలలో పుట్టితడుతూ వుంటాయి. అతి ప్రాచీన కాలంనుంచీ భారతదేశంలో ఈకళ అవరణలో వున్నది నరైనపోషకులు లేక, ఆదరణ లేక లోహ శిల్పకళ క్రమంగా క్షీణించిపోతున్నది- ఈ ప్రాచీన కళను పునరుద్ధరించడానికి లోహ శిల్పులును సమాఖ్యగా తరలి, వారికి శిక్షణ యివ్వబడుతున్నది.

హైదరాబాదులోని తీగనగిషీ వస్తువులు కూడా సుప్రసిద్ధమైనవి. రాగి, కుత్తునాగం కలిసిన మిశ్రమంతో వివిధ రకాల వస్తువులను పోతపోస్తారట. వాటిపైనచిత్ర విచిత్రమైనతీగనగిషీ చెక్కుతారు. అందులో కొండి రేకును గాని తీగను గాని తాకడం చేస్తారు. అమోనియం, సల్ఫేటును, ఒక ప్రత్యేక రకమైన పట్టితో కలిపి, సున్నటి పైపున పూతపూస్తారు. పూర్వకాలంలో ముస్లిం ప్రభువులు, దర్బారు ఉద్యోగుల అభిరుచులకనుగుణంగా హుక్కాలు, పూలకుండ్లు, కూజాలు తయారు చేయబడేవి. ఇప్పుడు యూకేస్ట్రేలు, ప్లేట్లు, పేపర్ ట్రేలు, తయారు చేయబడుతున్నాయి

ఉత్తర ప్రదేశ్‌లోని మీరాదాబాదులోను జైపూర్‌లోని రాజస్థాన్‌లోను పూతపూయబడిన ఇత్తడి వస్తువులు విశేషంగా తయారవుతున్నాయి. పూలంకుండ్లు, పుస్తకాల షెల్ఫులు, ట్రేలు, ప్లేట్లు, సిగరెట్టు కేసులు, మొదలైన అనేక అనుపయోగ వస్తువులు వింత నమీనీలతో, లతలు, పుష్పాల చెక్కడాలతో తయారవుతున్నాయి. యంత్ర సాధనాల సహాయం లేకుండా ఇంత అద్భుతంగా యీవస్తువుల తయారుకావడం ఆశ్చర్యం కలిగించకమానదు.

తంజావూరులో రాగి, ఇత్తడి, కొండి వుపయోగించే ప్లేట్లను, పెట్టెలను, గిన్నెలుతయారు చేస్తున్నారు- అక్కడ తయారు చేయబడుతున్న విగ్రహాలు మిక్కిలి ప్రసిద్ధిచెందాయి-

ఢిల్లీలో రాగితోరాగాలు, పూలకుండ్లు, పాన పాత్రలు, వెళ్ళాడే దీపాలు, పూల చెక్కడాగల ప్లేట్లు, తయారుచేయబడుతున్నాయి. ఈ లోహ శిల్పులు ఆధునిక అభిరుచులకు అనుగుణంగా యీవస్తువులను తయారుచేస్తున్నారు. ఇటీవల బొంబాయిలో మెరుపు రాగి శిల్పం ప్రసిద్ధికి వచ్చింది- కొన్ని లవణాలను రాగిమీద ప్రయోగించి, కోరిన నమూనాలను లోహ శిల్పులు తయారు చేస్తున్నారు.

కటక్‌లోను, హైదరాబాదులోను వెండి తీగను తయారుచేసి, ఆ ముక్కలను టంకపు పోడితో అతికి పూరీలోని జగన్నాథ దేవాలయం, ఆగ్రాలోని తాజమహల్ నమూనాలను తయారు చేస్తున్నారు- ఇంకా అనేక రకాల చిత్రవిచిత్రమైన వస్తువులను యీ విధంగా తయారు చేస్తున్నారు. తిరునూకుడు-కొచ్చిన్, మద్రాసు, పశ్చిమ బెంగాలులలో కంచుతో అనేక అందమైన వస్తువులు తయారవుతున్నాయి- రద్దు రాగి, తగరము, తుత్తునాగములను కావల్సిన పాళములలో కలిపి, పోతపోసి, ఆ వస్తువులను తయారుచేస్తున్నారు- ఈ విధంగా తయారయ్యే వస్తువులు కిలము ఎక్కువ-

దేశంలోని అన్నిప్రాంతాలలోనూ నగరాలలోనూ, గ్రామాలలోనూ, కొండిఆభరణాలు, నగిషీలేనులు, కడియాలు, గాజులు, కలురకాలుతయారవుతున్నాయి.

కలంకారీ, పనితర్వాత, లోహ శిల్పకళ భారతదేశంలోని అన్ని ప్రాంతాలలోనూ కన్పిస్తుంది. అఖిల భారత చేతివస్తువులసంస్థ మద్రాసులోని రాజాజీహాలులో 1953 అక్టోబరు 26 వ తేదీన లోహశిల్ప ప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నారు. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కొమరాదార్ ఆప్రదర్శనాన్ని ప్రారంభిస్తారు. ఆనంద నందాదర్శాల వారు భారతదేశంలోని అన్ని ప్రముఖ నగరాలలో ఇట్టిప్రదర్శనలు ఏర్పాటుచేస్తున్నారు. ఈలోహ శిల్పకళాసౌభాగ్యాన్ని ప్రజలు ప్రత్యక్షంగా చూడడానికి యీ ప్రదర్శనాలు విశేషంగా ఉన్నాయి

విజ్ఞాన విశేషాలు

చెరకు పిప్పినుంచి కాగితం

చెరకు పిప్పినుంచి న్యూస్ ప్రింటు చాలా సంవత్సరాలుగా తయారు చేయబడుతున్నది. ఈ తుక్కునుంచి ఇతర రకాల కాగితాన్ని లాభసాటిగా తయారుచేసే విధానాన్ని అమెరికాలో పిరియోరియా (ఇల్లినాయ్) వద్దవున్న నార్దర్న్ యూటిలైజేషన్ లేబొరేటరీ వ్యవసాయ శాస్త్రజ్ఞులు ఇవ్వడు కనిపెట్టారు.

ఈ కొత్తపద్ధతివల్ల చెరకు పిప్పిలోని ఈకెల (ఫైబర్స్) నుంచి కొండు (పిత్) వేరు చేయబడుతుంది- ఇందువల్ల చెరకు నారకు మరింత బలం వస్తుంది- ఈ నారను మేలైన కాగితాన్ని, ప్రానుకొనడానికి ఉపయోగపడే కాగితాన్ని, బ్లీచింగు కట్టడానికి ఉపయోగపడే కాగితాన్ని తయారు చేయడానికి ఉపయోగించవచ్చు- ఒక్కచిరకుకూడా వుండకుండా తప్ప మిగతా అన్ని విషయాలలోను చెరకు పిప్పి కాగితాలు మెత్తటి కొయ్యల పిప్పితో తయారు చేయబడిన కాగితాల కంటే గట్టిగా వుంటాయి- అనేక రకాలైన కాగితపు వస్తువులను తయారు చేయడానికి కర్రగుజ్జులతో మిశ్రమం అయేలాచేయడం (బ్లెండింగ్) ఇది ప్రత్యేకంగా అనుభవం పొందాయి.

రంగుపరీక్షవల్ల పొగాకువాణ్యం బాగుపడవచ్చు

పొగాకు నాణ్యాన్ని నిర్ణయించడానికి రుచినిగాక రంగును ప్రమాణంగాతీసుకొనడం త్వరలో సాధ్యమవుతుందని అమెరికా వ్యవసాయ శాఖవారు భావిస్తున్నారు.

రంగును పోల్చిచూచే పరీక్షలో అయితే పొగాకు ఇంకా పెరుగుతూ వుండగానే ఆపంటనాణ్యాన్ని నిర్ణయించడానికి శాస్త్రజ్ఞులకు వీలవుతుంది. చాలా మేలురకం పొగాకు మొక్కలను ఉత్పత్తి చేయడం తొందరగా జరుగుతుంది. ఈకొత్తపద్ధతివల్లఇంకా పొగాకుచిగాపుండే పొగాకులుఉత్పత్తి జరుగుతుందని దీనిని కనిపెట్టిన అమెరికా వ్యవసాయ శాఖ శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

అనవసరమైన క్షారద్రావ్యాలు (ఆల్కలాయిడ్స్) కలిగివుండని రకాల (స్ట్రెయిన్) పొగాకునువండించడానికి పంటదారులకు ఈ పరీక్షల వల్ల వీలు కలుగుతుంది. ఇంతవరకు అనవసరమైన క్షార ద్రవ్యాలు వున్నాయో లేవో చూడాలంటే పొగాకు పెరిగి దానితో చుట్టలుగాని, సిగరెట్లుగాని తయారు చేసి 'రుచి పరీక్ష' జరిగేవరకు పొగాకు ఉత్పత్తిదారులు వేచి వుండవలసివచ్చేది.

వేళ్ళకు మకిలి కాని కొత్త లైప్ రైటర్ రిబ్బన్లు

అమెరికాలోని రాయల్ టైప్‌రైటర్ కంపెనీవారు ఒక కొత్త టైపురైటర్ సాధనాన్ని, టైపురైటర్ రిబ్బన్‌ను తయారు చేశారు. టైపరీల్లు చేతులకు మసికాకుండా టైపురైటర్ రిబ్బన్‌ను మార్చవచ్చు.

ఈకొత్త పద్ధతి వల్ల టైపురైటర్ నిర్మాణంలో రెండు పెద్ద మార్పులు చేయవలసి వచ్చింది. టైపురైటర్ రిబ్బన్ రీలియర్‌ను మార్చడంఒకటి. మరొకటి ఇప్పటి లాగా ఒకేఒక 'స్పూల్'కి రిబ్బన్‌చుట్టడంకాక, ఆ రిబ్బన్ రెండు ప్లాస్టిక్ పరికరాలలో అమర్చడం.

ఇలాచేయడంవల్ల చేతులకుమకిలి అంటదు. ఎందువల్లనంటే పట్టుకున్నప్పుడు వేళ్ళకుతగిలేది ప్లాస్టిక్ బరికెలుతప్ప రిబ్బన్ కాదు. రిబ్బన్ రీలియర్‌ను నిన్నటిదాకా నొక్కినప్పుడు వాడిచేయబడిన రిబ్బన్‌భాగాన్ని ప్లాస్టిక్ బరికె పైకి లేస్తుంది. అప్పుడు దానిని తీసి పారవేయవచ్చు. అతరువాత ఆ అరలోకి కొత్త రిబ్బన్‌ను పడవేసి అనంతరం ప్లాస్టిక్ బరికె మూరను యథాస్థానంలో పెట్టవచ్చు. ఒక మీటనుఒక్కసారినొక్కగానే రిబ్బన్ దానంతటఅదే దాని స్థానంలో స్థిరముగా వుండిపోతుంది-

ఈ కొత్త సాధనాన్ని శుభ్రంగా తేలికగా రిబ్బన్ మార్చేవిధానంఅని తేలుస్తున్నారు. రాయల్‌టైప్ మోడల్ తప్ప మిగతా 1957వ సంవత్సరపు రాయల్ పోర్టబుల్ టైపురైటర్లన్నీ ఈకొత్త విధానం ప్రకారం తయారు చేయబడుతాయి.

ఫిలుములను అతికే కొత్త పద్ధతి

విద్యుత్కణ (ఎలెక్ట్రానిక్) సహాయంతో ఫిలిములను అతికేపద్ధతినొకదానిని అమెరికాలోని డ్యూపాంట్ లేబొరేటరీస్‌వారు కనిపెట్టారు. 'డైరెక్ట్రికు స్పయ్‌సింగ్' అనబడే ఈనూతన విధానంప్రకారం రేడియోతరంగాల (ఫ్రీక్వెన్సీ) వల్లఉత్పత్తిఅయ్యేవేడితో ఫిలిములు అతకబడుతాయి. దీనివల్ల ఇప్పుడు మామూలుగా వాడకంలో వున్న జిగురు అవసరం లేకుండా పోతాయి-

ప్రస్తుతం ఈనూతన యంత్రసాధనం ఫిలిం స్టూడియోలో మాత్రమే వాడబడుతున్నప్పటికీ విద్యుత్కణ సహాయంతో ఫిలిములను అతికే సిద్ధాంతాన్ని వినియోగించి ఎమెచ్యూరులకు అందుబాటులో వుండేటట్లు చౌకధరకు యంత్ర సాధనాలు చిన్నరకం తయారుకావడం అసాధ్యమైన విషయ మేమీ కాదు.

లేఖలు

దేవరకొండలో అపరిశుభ్రత

అయ్యా!

దేవరకొండలో 12-10-56 నుండి కలరావ్యాపించి ప్రజలను భయంకరముగా పీడిస్తున్నది. ఇప్పటికి 3-4 మంది ఆవ్యాధి వడిలో చేర్చుకొనబడి, ఇంకా కొంతమంది ఆవ్యాధికి గురి అయ్యి బాధపడుతున్నారు. మేము యెంతయో భీతిజెందుచున్నము పురపాలక సంఘమువారి దృష్టిలో అది అంత పెద్ద సమస్యగా లేదు. వారి దృష్టి జ్వరాక్రాంతి అంశములపై బడక పోవుటయే వ్యాధి వ్యాపించుటకు కారణమని వీటిని పరిశీలించినవారికి బోధపడక తప్పదు.

ఈగ్రామ మధ్యనుండి 'స్వర్ణముఖి' యనే కాలువ గ్రామ వెలుపల గల కుంటనుండి బయలుదేరి ప్రవహించుచుండును ఆకుంటలో చాకలివాండ్రు బట్టల నుతుకుదురు. ఇదియే గాక గృహములలోని మురికినీరు గూడ ఆ కాలువలోనే కలియును- ఆ మురికి నీటిలోనే కణికవాండ్రు కోయబడిన గొర్రె, మేకల మాంసమును శుభ్రపరచి అమ్ముదురు. అట్టిమాంసమును కొని తిన ప్రజలిట్టి వ్యాధులకు గురియగుదురన్న విషయము పురపాలక సంఘమువారికి తెలియదు గాబోలు! అపరిశుభ్రతలో పురపాలక సంఘమువారు సైకానిన అశ్రద్ధ వర్ణనాతీతమైనది. ఎటుజూచినా మురికియే ఎటు బోవుదమన్న దారియుండదు. వీధుల అపరిశుభ్రత, మురికినీటి కాల్వలు యిట్టివ్యాధికి పుట్టిల్లన్న విషయము వేరేచెప్పవలెనా?

ఇవియేగాకుండా రాత్రిళ్ళు వెలుతురు విషయము మరీ అధ్వాన్నము. ఎప్పుడు ఎటుజూచినా రాత్రిసమయములో చీకటియే. వీధులందు దీపాలు ఉండబడవు. ఈవిషయమై పురపాలక సంఘమువారి బాధ్యతలేదా?

దోడ్లపైన పెంటచెత్త తొలగించుటకు ఎవరినీ నియమించకున్నను, భగవంతునిచే సృష్టింపబడిన కందులు మాత్రము రోడ్లను శుభ్రపరించుచున్నవి.

దేవరకొండలో పురపాలక సంఘము వీనిని పరిశీలించవలసిన అవసరములేదా? ప్రజల నుండి యిండ్లపన్నులు వసూలుచేయుదురు. అడబ్బును ప్రజలకు పౌరకార్యములను కల్పించుటకు, గ్రామమును పరిశుభ్రతగా నుంచుటకు, రాత్రి సమయములందు గ్రామమును వెలుతురుచే ప్రకాశింపచేయుటకు మరియు ఇట్టి వ్యాధులు రాకుండా యేర్పాట్లు జేయుటకు వినియోగింపవలెను-

ఇట్లు

దేవరకొండ గ్రామ ప్రజలు.

ఉపాధ్యాయుల పట్ల వింత ప్రవర్తన

అయ్యా!

కొన్ని రోజుల క్రితం హైదరాబాదు దక్షిణ భాగములో 'ఎ' సర్కిలునుండి ఉత్తర భాగము 'ఎ' సర్కిలుకు బదిలీచేయబడిన జాబిత శ్రీ అనంతయ్య పాఠశాలలకు చ్చిరు నప్పుడు విద్యార్థులు విద్యను పరీక్షించుచుండును, హెడ్మాస్టర్లను, సహోపాధ్యాయులను పరిహాసమైన ప్రశ్నలను యడుగుట పరిపాటైనది.

ఈ సమస్య దక్షిణ భాగపు 'ఎ' సర్కిలులో నాక పాఠశాలకువెళ్ళి, దుర్మార్గాచారునినుండి యింత కమీషనువచ్చిదదో చూపించవలెనని హెడ్మాస్టరును అడిగినారు. తరువాత సహోపాధ్యాయులనుబిలిచి హెడ్మాస్టరు నుండి మీకెంత కమీషను ముట్టినదో చెప్పవలెనని యడిగినారు. పాఠశాల పాదరు ఖర్చుల పుస్తకములో తప్పులులేని విషయం జూచి, హెడ్మాస్టరును, సహోపాధ్యాయులను తిట్టుచును, కమీషను మొత్తం హెడ్మాస్టరు, ఉపాధ్యాయులు, మింగేశారు. అందువలన పాదరు జాబితాలో చేర్చలేదని తిట్టనారంభించిరి. ఉపాధ్యాయులను అకారణంగా తరగతిలో విద్యార్థుల యెదుట అవమానపరిచిరి. ఈజాబితను అనంతయ్యచే అవమానము, అగౌరవము పొందనయుపాధ్యాయుడొక్కడును యీ సర్కిలులో యింతవరకు లేడు.

ఈ జాబితా పర్యవసానం గురించి అధికారులకు తెలియజేసినను యింతవరకు కెలువంజి చర్యకూడ తీసికొనబడలేదు. ఉపాధ్యాయ సంఘముగూడ యీ జాబితా దుష్ప్రవర్తనను గురించి పై అధికారులకు తెలియజేసినను యింతవరకెటువంటి చర్యకూడ తీసికొనబడలేదు- హైదరాబాదు పట్టణ విద్యాశాఖ,ఇన్‌స్పెక్టరుగారి యింటి పనులలో జాబితాగారు శ్రద్ధతీసికొనుచు, తగిన సహాయం చేయుచున్నారు కావున యీ జాబితా అనంతయ్యను బదిలీ చేయించుట ఇనస్పెక్టరుగారికి యిష్టములేదు. ఉపాధ్యాయులందరు యీ జాబితావలన విసిగియున్నారు. కావున అధికారులు వెంటనే యీ జాబితాను పట్టణము నుండి వేరే ప్రదేశమునకు బదలీ చేయవలసినదిగా కోరుచున్నాను.

విధేయులలో

"ఒక ఉపాధ్యాయుడు"

22-10-56

హైదరాబాద్

అమెరికాలో ఉక్కుఉత్పత్తి

ఓట్సబుర్గు, అక్టో 21

వచ్చే సంవత్సరం అమెరికాలో 11కోట్ల 60లక్షల టన్నులు మొదలుకొని 12కోట్ల టన్నులవరకు ఉక్కు ఉత్పత్తి కాగలదని ఈ పరిశ్రమ శాలూకు మార్కెట్టు నిపుణులు తమ ఉన్నతాధికారులకు పంపిన నివేదికలలో పేర్కొంటున్నారు-

ఉక్కుపరిశ్రమకు సంబంధించిన విషయాలను 'వాల్‌స్ట్రీట్ జర్నల్' పరిశీలిస్తూ పైన పేర్కొన్నంత హెచ్చుగా ఉక్కు ఉత్పత్తి జరగడం వలన, ఉక్కుఉత్పత్తి జరిగే సంవత్సరాలన్నింటిలో 1957 అత్యుత్తమమైనది కాగలదన్నప్పటికీ అత్యుత్తమ సంవత్సరాలలో ఒకటి కాగలదు- అని పేర్కొన్నది-

(1 వ పేజీ తరువాయి)

నెరవేర్చేటట్లు వారు పని చేయాలన్నారు- అందరి సహకారంతోనూ, రాజకీయ జీవనంలో దీర్ఘకాల అనుభవంగలవారి సహాయంతోనూ శ్రీ సంజీవరెడ్డి నూతనరాష్ట్ర శకటమును జయప్రదంగా నడిపించగలరనే ఆశాభావాన్ని శ్రీ రామకృష్ణారావు వెలిబుచ్చారు.

శ్రీ సంజీవరెడ్డి సమాధానం

నాయకుడుగా ఎన్నికైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారు హర్షధ్వానాలమధ్య లేచి తన ఎన్నికకు తోడ్పడినవారి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ్యులందరి- ముఖ్యంగా శ్రీగోపాలరెడ్డి- సహకారానికి ఆయన విజ్ఞప్తి చేశారు- శ్రీ గోపాలరెడ్డి తనకు అగ్రజుడని ఆయన సూచించారు. హైదరాబాద్ రెవెన్యూమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారి సహకారంతో తాను తన బాధ్యతను శక్తికొలదీ నిర్వహించగలనని అన్నారు. కాంగ్రెసు సంస్థకూ, ప్రభుత్వానికీ మధ్య సహకారంఉన్నప్పుడే పరిపాలన జయప్రదంగా నడవగలదన్నారు. తన విజయానికి శక్తికొలదీ పని చేసిన ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు, హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జె-వి-నర్సింగరావు, శ్రీ వి-బి- రాజులకు కృతజ్ఞతలు తెలిపారు-

నాయకుల అభిప్రాయాలు

శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక అనంతరం కొందరు నాయకులు ఈ క్రింది అభిప్రాయాల్ని వెలిబుచ్చారు.

శ్రీ గోపాలరెడ్డి: శ్రీ సంజీవరెడ్డి ఎన్నికైనందుకు సంతోషిస్తున్నాను. దానితో నా భుజస్కంధాలనుండి పెద్ద భారం తొలగిపోయింది.

శ్రీ కళా వెంకటరావు: నేను శ్రీ సంజీవరెడ్డిని అభినందిస్తున్నాను. ముందుగా వీరగ్రేగ ఎన్నిక సాధింపబడలేదనే దా విచారం.

శ్రీ బూర్గుల రామకృష్ణారావు: శ్రీ సంజీవరెడ్డి మాయిద్దరి(తాను, శ్రీ గోపాలరెడ్డి) కంటె యువకుడు. ఆయన చాలసమర్థుడు- ఆయనఎన్నిక అన్నివిధాలా శ్రేయస్కరం కాగలదని ఆశిస్తున్నాను.

శ్రీ వి. బి. రాజు: శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక ప్రజాభీష్టానికి విజయం. పోటీ విషయం మరచిపోండి

శ్రీ సంజీవరెడ్డి నాయకుడుగా ఎన్నికైన తరువాత ఎన్నికను నిర్వహించిన శ్రీమన్నారాయణ ప్రసంగిస్తూ పోటీ విషయం మరచిపోవలసిందిగా కాంగ్రెసు సభ్యులకు విజ్ఞప్తి చేశారు,నిజానికి ఎన్నిక పార్టీ అంతర్గత వ్యవహారమే. పార్టీలో పరిపూర్ణ సహకారం ఉండేటట్లు పనిచేయాలి.

సమీప త్వరలో ఆంధ్రప్రదేశ్ లభిస్తున్నది. కత 40 వి. డ్లుగా మీరు వాంఛిస్తున్న రాష్ట్రం నవంబర్ 1న ఏర్పడుతున్నది. దాని విజయంపై ఆంధ్రుల శ్రేయస్సు ఆధారపడి ఉంటుంది- మీరు యితర రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా వ్యవహరించండి- మీరు తిరిగి ఏమైనా రాష్ట్ర శ్రేయస్సుకు కలసి పని చేయగలమని నిరూపించండి" అని అభినందించారు.

అఖిలాంధ్ర గీతపరివారల మహాసభ

ఖమ్మంపట్టు, అక్టో 21

ఖమ్మంపట్టణంలో అఖిలాంధ్ర గీతపరివారల మహాసభ అక్టోబర్ 20,21 తేదీలలో జరుగుతుందని ఇక్కడ పరిశీలనచేస్తూ పైన పేర్కొన్నంత హెచ్చుగా ఉక్కు ఉత్పత్తి జరగడం వలన, ఉక్కుఉత్పత్తి జరిగే సంవత్సరాలన్నింటిలో 1957 అత్యుత్తమమైనది కాగలదన్నప్పటికీ అత్యుత్తమ సంవత్సరాలలో ఒకటి కాగలదు- అని పేర్కొన్నది-

వారపత్రికావిజ్ఞాపనలు

గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమామిక ఏజంటు

పెర్మిట్ నం. 4941

(కర్ఫ్యూ లేట్లు)

హైదరాబాద్, 20-10-1956

120 పేర్ల పట్లా ఒక్కంటికి

దొడ్డు బియ్యం	53-0-0	54-0 0
సంబర్లు	55 0-0	57-0-0
సాంబర్లు	61-0-0	66-0-0
నూకలు	42 0 0	44 0 0
వరంగల్ సాంబ	65 0-0	67-0-0
కందులు పెద్దవి	47-0-0	48-0 0
కందులుచిన్నవి	41-0 0	43 4 0
మినుములు	50-0-0	53-6-0
పెసలు	38-0-0	42 8-0
నెల్లం	43 0-0	48 0-0
నెల్లబొన్నలు	48-0-0	57-0 0
పచ్చబొన్నలు	41-0-0	42-8-0
మిరపకాయలు	150-0-0	235-0-0
బొడ్డుమిర్చి	150-0-0	165-0-0
తనుము	60-0-0	72-0-0
పెసర్లు	48 0-	48-5-0
ఉల్లిగడ్డ కొత్తది	12-0-0	16-0-0
ఉల్లిగడ్డ పాతది	15-0-0	24-0-0
చింతపండు కొత్తది	40 0-0	50-0-0
నెల్లనువ్వులు	90 0-0	120-0-0
ఇలాతిపలుకుచి॥ (నం॥ 1 కి)		58-0-0
లోధనశక్కర (నం॥1 కి)		82-8-0
ఆముదాలు		57-8 0
పెద్దకంకిపప్పు	60-0-0	62-0-0
చిన్నకంకిపప్పు	55-0-0	56-0-0
శనగపప్పు	54-0-0	55-0-0
ఎనరపప్పు	65-0-0	68-0-0
మినుపపప్పు	72-0 0	73-0-0
బంకపిండి		46-0-0
శనియాలు	56-4-0	60-0 0
పులుపలు		25-12-0

పరల